


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 308, పేజీలు - 08

సోమవారం, ఏప్రిల్ 27, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# ప్రజావాణి సేవలు క్షేత్రస్థాయికి విస్తరించాలి

## - సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- ప్రజలకు మరింత చేరువగా ప్రజావాణి సేవలు
- వెంటనే రెవిన్యూ డివిజన్ స్థాయిలో అమలుకు సీఎం ఆదేశాలు
- త్వరలోనే మండల స్థాయిలోనూ అమలు చేయాలని ఆదేశం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. 2023 డిసెంబర్ 8న సీఎం రేవంత్ రెడ్డిఈ ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రజావాణి అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రజావాణిని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఆ తర్వాత మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**- ప్రజావాణి సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలి**

రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజే 2023 డిసెంబర్ 8వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి మంగళవారం, శుక్రవారం మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్లో ప్రజావాణి విజయవంతంగా అమలవుతోంది. అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలు, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారు. జిల్లా స్థాయిలోనూ కలెక్టర్ల అధ్వర్యంలో ప్రతి వారం ప్రజా వాణి నిర్వహిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్ కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులను ఆదేశించారు.

**- సమస్యల పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం**

ఇకపోతే త్వరలో రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తరువాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు.

2లో..

# మహా జంగిల్ రాజ్ నుంచి విముక్తి కల్పిస్తాం

## - మహిళలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులను శిక్షిస్తాం



కోల్కతా (ప్రశ్న న్యూస్) మహిళలపై అత్యాచారాలు, హింసకు పాల్పడే దుర్మార్గులను మే 4 తర్వాత అధికారంలోకి వచ్చే బెంగాల్లోని బీజేపీ ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్లోని బోంగావ్‌లో రెండో విడత పోలింగ్‌కు మోదీ ప్రచారం నిర్వహించారు. సందేశ్‌ఖాలీ బాధితురాలికి, ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి బీజేపీ టికెట్లు కేటాయించిందని ఈ సందర్భంగా మోదీ గుర్తుచేశారు. ఈ నిర్ణయం ద్వారా బెంగాల్ మహిళల పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధత స్పష్టమైందని వ్యాఖ్యానించారు. టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ మహిళలను హింసించే గూండాలకు అండగా నిలుస్తోందని, ఇకపై దీనిని ప్రజలు సహించబోరన్నారు. టీఎంసీ సృష్టించిన మహా జంగల్ రాజ్ నుంచి బీజేపీ విముక్తి కల్పిస్తుందన్నారు. బంగాల్ ఎన్నికల మొదటి దశలోనే టీఎంసీ అహంకారం బద్దలైందని, రెండో దశ ఎన్నికలు బీజేపీ విజయాన్ని ఖాయం చేస్తాయని మోదీ జోస్యం చెప్పారు. అంతేకాదు 'మా, మాటి, మనుష్' (తల్లి, నేల, ప్రజలు) అనే నినాదానికి టీఎంసీ తూట్లు పొడిచిందని మోదీ ఆరోపించారు. రాష్ట్రాన్ని జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేసేందుకు తమ బీజేపీ పార్టీకి ఓటు వేయాలని బెంగాల్ ప్రజలను కోరారు. బెంగాల్ రెండో దశ పోలింగ్ కోసం ఎన్నికల ప్రచారం చేస్తున్న మోదీ, విజయ్ సంకల్ప్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలమైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికార టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు. "టీఎంసీ ఇక్కడ తల్లులను ఏడిపించింది. మాతృభూమిని సిండికెట్లు, చొరబాటుదారులకు అప్పగించింది.

2లో..

# ఈసారి ప్లీనరీ లేదు..

# ప్రతీచోట గులాబీ జెండాలు ఎగరాలి

- బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగరేయాలని పిలుపు
- సోమవారం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం
- వేసవి తీవ్రత దృష్ట్యా ప్లీనరీకి బదులు కార్యవర్గ సమావేశం
- ఆహ్వానం ఉన్నవారు మాత్రమే రావాలని నేతలకు కేటీఆర్ సూచన




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ జెండాలు ఎగరేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు పార్టీ నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ విషయం తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, నియోజకవర్గ కేంద్రాల్లో జెండా వందనం చేసి వేడుకలు జరపాలని అన్నారు. ఈ సందర్భంగా నేడు తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. వాస్తవానికి ప్లీనరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ,

2లో..

# నో స్టాక్ బోర్డులు కనిపించొద్దు

- రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్యానిక్ కొనుగోళ్లతో 50 శాతానికి పైగా పెరిగిన డిమాండ్
- సరఫరా లేక 400కు పైగా పెట్రోల్ బంకులు మూసివేత
- ప్రజలు ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశం



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పెట్రోల్, డీజిల్ విక్రయాల్లో డిమాండ్‌కి తగిన సప్లయ్ ఉండేలా చూడాలని, సోమవారంలోగా సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను, ఆయిల్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయం నుంచి ఆదివారం అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడిన చంద్రబాబు పెట్రోల్, డీజిల్ కొరత తలెత్తడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రిటైల్ ఔట్ లెట్ల దగ్గర వాణిజ్య వినియోగదారులు కొనుగోళ్ల వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు వివరించారు.

రాష్ట్రంలో సాధారణగా పెట్రోల్ రోజుకు 6,330 కేఎల్ అమ్మకాలు జరిగేవని, అయితే శనివారం ఒక్కరోజే 34 శాతం డిమాండ్ పెరిగి 8,489 కేఎల్‌కు అమ్మకాలు చేరాయని, ఆదివారం సైతం సాధారణ డిమాండ్ కన్నా 22 శాతం అధికంగా 7,750 కేఎల్ వినియోగం ఉందన్నారు. మరోవైపు డీజిల్ విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. సాధారణగా డీజిల్ రోజుకు 9,048 కేఎల్ అమ్మకాలు జరిగేవని, అయితే శనివారం 16 శాతం డిమాండ్ పెరిగి 10,556 కేఎల్‌కు అమ్మకాలు చేరాయని, ఆదివారం సాధారణ డిమాండ్ కన్నా 3 శాతం అధికంగా 9,392 కేఎల్ వినియోగం ఉందని అధికారులు చంద్రబాబుకు తెలిపారు. నయారా, రిలయన్స్, జియో వంటి ప్రైవేట్ ఆపరేటర్లు కూడా తమ కంపెనీ బంకులకు సప్లయ్ నిలిపివేయడం సమస్యను మరింత తీవ్రతరం చేశాయని జిల్లా కలెక్టర్లు వివరించారు.

**- అనుమతులపై పునరాలోచన చేస్తాం**

మరోవైపు కంపెనీలు రిటైల్ ఔట్ లెట్లకు గతంలోలాగ క్రెడిట్ ఇవ్వడం లేదని అధికారులు తెలుపగా, ఎందుకు క్రెడిట్ నిలిపేశారని హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ కంపెనీల ప్రతినిధులను సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. కంపెనీలు రిటైల్ ఔట్ లెట్ల మధ్య గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజలను, ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే అనుమతుల విషయం పునరాలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీల అసంబద్ధ నిర్ణయాల కారణంగా ప్రజలు ఇబ్బందిపడితే సహించేది లేదన్నారు. ప్రజల నిత్యావసరాలకు సంబంధించిన అంశంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. గురువారమే సమస్యను గుర్తించామని అధికారులు చెప్పగా 3 రోజుల క్రితమే గుర్తించినప్పుడు ఎందుకు పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య తలెత్తిన తరువాత, ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో నివేదికలు ఇవ్వడం కాదని, ఫలితాలు చూపించాలని సూచించారు.

**- రైతులకు కూపన్ విధానం పరిశీలించండి**

మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ విభాగాలతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఒక్కసారిగా సమస్య తలెత్తడంపై

2లో..

# వివరాలు చెబితే పథకాలు రావనే అపోహ వద్దు

## - గవర్నర్, సీఎం సహా ప్రముఖుల 'సెల్ఫ్ ఎన్యుమరేషన్'



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో సెన్సస్ 2027 ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం నమోదు) ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో

2లో..

# అజారుద్దీన్, కోదండరాంలను నామినేట్ చేసిన గవర్నర్

## - ఊపిరి పీల్చుకున్న కాంగ్రెస్ సర్కారు!

2లో..



# ఎల్పీజీ బుకింగ్స్‌లో భారీ మార్పులు.?

## - మే 1 నుంచి కొత్త రూల్స్.?





న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ దేశాలతోపాటు భారత్ లోనూ చమురు, గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. యుద్ధం కారణంగా ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేసిన నేపథ్యంలో చమురు సరఫరాలో ఆలస్యం అవుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి

2లో..

# గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి

## - ఈ నెల 28న సీఎం చంద్రబాబు శంకుస్థాపన



అమరావతి (ప్రశ్న న్యూస్) ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెడుతోంది. 1995-2004 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా మార్చిన చంద్రబాబు, ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌లో మరో భారీ టెక్ విప్లవానికి నాంది పలుకుతున్నారు. అంతర్జాతీయ టెక్ దిగ్గజం గూగుల్ తన ఏఐ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తుండటమే దీనికి నిదర్శనం.

2లో..

# ఇక మా టైం మొదలైంది

## - కవిత సంచలన ట్వీట్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన ఆమె, ఆ తర్వాత చేసిన తొలి ట్వీట్ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'మీ టైం పూర్తయ్యింది, మా టైం మొదలైంది" అంటూ ఎక్స్‌లో ఆమె పోస్టు పెట్టారు. శనివారం హైదరాబాద్‌లోని మునీరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాజకీయాల్లో తన పార్టీ ఒక కొత్త శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా

2లో..

# మెటాలో '28 రోజుల నరకం'

## - ఎవరి ఉద్యోగం పోతుందో తెలియదు!

2లో..



# ప్రజావాణి సేవలు క్షేత్రస్థాయికి విస్తరించాలి

ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలని, పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, ఆలస్యం జరగకూడదని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

**- ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులు**

ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కిందిస్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# మహా జంగిల్ రాజ్ నుంచి విముక్తి కల్పిస్తాం

సామాన్య ప్రజలను బహిష్కరణకు గురయ్యేలా చేసింది" అని ఆయన మండిపడ్డారు. "మొదటి దశలో బంగాల్ కమాల్ కర్ దియా (అద్భుతం చేసింది). ఏప్రిల్ 29న జరగనున్న చివరి దశ ఎన్నికల్లో కూడా అదే తరహా మద్దతు తెలపాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ అహంకారం అణగిపోయింది. ఇప్పుడు రెండో దశలో బీజేపీ చారిత్రాత్మక విజయం ఖాయం కానుంది. బంగాల్ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి.

**- జంగిల్ రాజ్ నుంచి విముక్తి**

బెంగాల్ను టీఎంసీ జంగిల్ రాజ్ నుంచి బీజేపీ విముక్తి చేస్తుందని మోదీ పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ నినాదాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ, "బెంగాల్ వద్ద అన్నీ ఉన్నాయి. ఇక్కడి ప్రజలకు అపారమైన సామర్థ్యం ఉంది. అందుకే బెంగాల్ మళ్లీ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రం కాగలదు. 'మీరు నాకు రక్తం ఇవ్వండి. నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను' అన్న నేతాజీ పిలుపును గుర్తుంచుకోవాలి. ఆయన పిలుపునకు స్పందించి దేశ ప్రజలు సర్వస్వం త్యాగం చేశారు. అదే విధంగా ఈ రోజు బెంగాల్కు మీ నుంచి కేవలం ఒక ఓటు కావాలి. మాకు మీ దీవెనెలతో సహా ఓటు అందించండి. మిమ్మల్ని మేము టీఎంసీ పాలన నుంచి విముక్తి చేస్తాం" అని మోదీ పేర్కొన్నారు.

**- రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్న టీఎంసీ**

బెంగాల్ పారిశ్రామిక వృద్ధిని టీఎంసీ అడ్డుకుందని, అవినీతి, సిండికేట్ రాజ్యానికి తెరలేపిందని మోదీ ఆరోపించారు. "టీఎంసీ జంగిల్ రాజ్తో ఒక అల్పస్థాయి మంత్రి లేదా గూండా కూడా తానే సర్వస్వం అని భావించే పరిస్థితి వచ్చింది. 24 పరగణాలు, హూగ్లీ నదీ పరివాహక ప్రాంతాలు ఒకప్పుడు పరిశ్రమలకు నిలయాలుగా ఉండేవి. కానీ నేడు అక్కడి మిల్లులు మూతపడుతున్నాయి. బ్రిటీష్ కాలం నాటి ఫ్యాక్టరీలు కూడా మూతపడ్డాయి. కేవలం సిండికేట్, లంచగొండితనంతో నడిచే ఒకే ఒక వ్యాపారం అక్కడ సాగుతోంది" అని ఆయన ఆరోపించారు. కాగా, ఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, గురువారం ముగిసిన మొదటి దశ బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 91.78 శాతం పోలింగ్ నమోదైంది. ఇక రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# ఈసారి ప్లీనరీ లేదు..
# ప్రతీచోట గులాబీ జెండాలు ఎగరాలి

ఇటీవల జగిత్యాలలో భారీ సభ నిర్వహించడం, ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఈసారికి కార్యవర్గ సమావేశానికే పరిమితం చేస్తున్నట్లు వివరించారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులకు మాత్రమే ఆహ్వానాలు పంపినట్లు పార్టీ స్పష్టం చేసింది.

ఆహ్వానం ఉన్నవారు మాత్రమే తెలంగాణ భవన్‌కు రావాలని, మిగతా నాయకులు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం 2001లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించగా, 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికతో 2022లో పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది.

# నో స్టాక్ బోర్డులు కనిపించొద్దు

విచారణ జరపాలన్నారు. అగ్రి, ఆక్వాకల్చర్ అవసరాలు కూడా పెరిగాయని వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులకు కూపన్ విధానం ప్రవేశ పెట్టే ఆలోచన కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు చేయాలన్నారు. ప్రతీ బంక్ దగ్గర రెవెన్యూ, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా, సీసీ కెమేరాల ద్వారా పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఎక్కడా బ్లాక్‌లో అమ్మకాలు జరగకూడదని చెప్పారు. పెట్రోల్, డీజిల్ సరఫరా పెరిగి సోమవారం నాటికి ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదని చెప్పారు.

# అజారుద్దీన్, కోదండరాంలను
# నామినేట్ చేసిన గవర్నర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ ఎం. కోదండరాంలను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులుగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదివారం నామినేట్ చేశారు. ఈ నియామకాలు కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పునకు లోబడి ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. డి. రాజేశ్వర్ రావు, ఫారూఖ్ హుస్సేన్‌ల పదవీకాలం 2023 మే 27న ముగియడంతో ఏర్పడిన ఖాళీలను వీరితో భర్తీ చేశారు. ఈ నియామకం ముఖ్యంగా మంత్రి అజారుద్దీన్‌కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద ఊరటనిచ్చింది. 2025 అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 30లోగా చట్టసభకు ఎన్నిక కావడం తప్పనిసరి. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏప్రిల్ 19న గవర్నర్‌ను కలిసి ఈ నియామకాలకు ఆమోదం తెలపాలని కోరారు. గత ఏడాది ఆగస్టులోనే అజారుద్దీన్, కోదండరాంల పేర్లను రాష్ట్ర కేబినెట్ గవర్నర్‌కు సిఫార్సు చేసింది. అయితే, గత ప్రభుత్వంలో నామినేట్ అయిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ ఈ నియామకాలను సుప్రీంకోర్టులో సవాలు చేయడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. వారి నియామకంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. అయితే, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌తో సంప్రదింపులు జరపవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల సూచించడంతో ఈ నియామకాలకు మార్గం సుగమమైంది. తాజా నియామకాలు కోర్టు తుది తీర్పుపై ఆధారపడి ఉంటాయి.

# ఇక మా టైం మొదలైంది

పర్యటనలు చేస్తున్న కవిత, ఎట్టకేలకు సొంత పార్టీతో ప్రజల ముందుకు వచ్చారు. ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తన తండ్రి కేసీఆర్ స్థాపించిన పార్టీ అసలు పేరు 'తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)'ని పోలి ఉండేలా 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని నామకరణం చేయడం. బీఆర్ఎస్ నుంచి వేరుగా, సొంత రాజకీయ అస్తిత్వం కోసం కవిత ఈ నిర్ణయం తీసుకోవడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె చేసిన ట్వీట్, ఎవరిని ఉద్దేశించిందనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి.

## వివరాలు చెబితే పథకాలు
# రావనే అపోహ వదు

పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఈ ప్రక్రియ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను కలిపి ఒకే యూనిట్‌గా ఈ జనగణన చేపడుతున్నారు. మే 10 వరకు ప్రజలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈ 15 రోజుల పాటు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.పౌరులు అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి, తమ వివరాలను సమర్పించవచ్చు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఇందులో గృహ, వసతులు, ఆస్తులకు సంబంధించిన 33 ప్రశ్నలు ఉంటాయి. ఎలాంటి పత్రాలు అవసరం లేదని, 15–20 నిమిషాల్లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. వివరాలు సమర్పించాక వచ్చే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ (ఎస్ఈ ఐడీ)ని, వెరిఫికేషన్ కోసం వచ్చే సిబ్బందికి చూపించాల్సి ఉంటుంది. ఇది భారతదేశంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి డిజిటల్ జనగణన కావడం విశేషం. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి సెన్సస్ కూడా ఇదే. ఈసారి కులగణన కూడా చేపట్టనున్నారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించే ప్రక్రియ ఉంటుంది. ఈ కార్యక్రమంలో సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ బుకింగ్స్‌లో భారీ మార్పులు.?

ఆటంకం లేదని కేంద్ర ప్రభుత్వం తాజాగా పేర్కొంది. దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్పీజీ సరఫరా సజావుగా సాగేలా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. గృహ అవసరాలకు ఎల్పీజీ కంపెనీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అలాగే డిజిటల్ లావాదేవీల్లో భాగంగా ఆన్ లైన్ లో గ్యాస్ సిలిండర్ బుకింగ్స్ 99 శాతానికి చేరుకున్నాయని స్పష్టం చేసింది. ఓటీపీ ఆధారిత డెలివరీలు 94.5 శాతానికి చేరినట్లు పేర్కొంది. అంతేకాక పీఎన్‌జీ కనెక్షన్ల సంఖ్య దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షలకు చేరినట్లు వివరించింది. ప్రస్తుతం దేశంలోని ఏ పంపిణీ కేంద్రంలోనూ సరఫరా నిలిచిపోలేదని అన్ని రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్పష్టం చేసింది. మరోవైపు మే 1 నుంచి ఎల్పీజీ సిలిండర్ బుకింగ్ రూల్స్ లో మార్పులు రాబోతున్నట్లు స్పష్టం అవుతోంది. కొత్త రూల్స్ బుకింగ్స్ ప్రభావం చూపుతాయని తెలుస్తోంది.

మే 1, 2026 నుంచి గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పులు రానున్నట్లు సమాచారం. అలాగే సిలిండర్ బుకింగ్స్ లోనూ మార్పులు రానున్నాయి. గ్యాస్ సిలిండర్ బుకింగ్స్ లో 25 రోజుల గ్యాప్ కచ్చితంగా ఉండేలా చూస్తున్నట్లు సమాచారం. అలాగే ఓటీపీ బేస్డ్ డెలివరీ వ్యవస్థను ఇకపై పర్మనెంట్ చేయనున్నారు. ఈ రూల్ ప్రకారం నమోదు చేసుకున్న మొబైల్ నెంబర్ కు ఓటీపీ వెళు ుంది. ఓటీపీ చెబితేనే సిలిండర్ డెలివరీ అవుతుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇండియన్ చమురు కంపెనీలు అమెరికా నుంచి ఎల్పీజీని దిగుమతి చేసుకుంటున్నాయి. జూన్–జులై నాటికి డెలివరీ పూర్తి కానుంది. ప్రస్తుతం భారత్ కు 80 వేల టన్నుల ఎల్పీజీ రోజూ అవసరం పడుతోంది. అయితే డొమెస్టిక్ ప్రొడక్షన్ మాత్రం రోజుకు 46వేల టన్నులు మాత్రమే ఉంది. అలాగే ఇటీవల ప్రభుత్వ చమురు, గ్యాస్ సంస్థలు కొత్త గ్యాస్ కనెక్షన్లు జారీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఒక నెల రోజుల పాటు కొత్త గ్యాస్ కనెక్షన్స్ జారీ చేయకుండా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక నిలిపివేత మాత్రమేనని ఒక్కసారి దేశంలో పరిస్థితులు సద్దుమణిగిన తర్వాత ఈ నిబంధనను తొలగిస్తామని అధికారులు పేర్కొన్నారు.

# మెటాలో '28 రోజుల నరకం'

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సోషల్ మీడియా దిగ్గజం మెటా (ఫేస్‌బుక్) మరోసారి భారీ లేఆఫ్స్‌కు సిద్ధమైంది. సుమారు 10 శాతం అంటే దాదాపు 8,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్టు అధికారికంగా ధృవీకరించింది. మే 20న ఈ తొలగింపుల ప్రక్రియ జరగనుంది. అయితే, ఏయే విభాగాల్లో ఎవరి ఉద్యోగాలు పోతాయో స్పష్టత ఇవ్వకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రకటన వెలువడిన నాటి నుంచి మే 20 వరకు ఉన్న కాలాన్ని వారు "28 రోజుల నరకం"గా అభివర్ణిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో గూగుల్, ఓపెన్‌ఏఐ వంటి సంస్థలతో పోటీపడేందుకు, కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్టు మెటా యాజమాన్యం తెలిపింది. ఈ ఏడాది ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై పెట్టుబడులను భారీగా పెంచుతున్నామని, అందుకే ఏఐయేతర విభాగాల్లో కోతలు తప్పడం లేదని పేర్కొంది. ఈ లేఆఫ్స్‌తో పాటు, ఇప్పటికే ఖాళీగా ఉన్న 6,000 పోస్టులను కూడా రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడినప్పటి నుంచి కంపెనీ అంతర్గత ఫోరమ్‌లు, వర్క్‌ప్లేస్ యాప్ 'బ్లైండ్'లో ఉద్యోగులు తమ ఆందోళనను, నిరాశను వ్యక్తం చేస్తున్నారు. "తర్వాతి నెలలో ఎలా పనిచేయాలని మిమ్మల్ని మీరు ప్రేరేపించుకుంటున్నారు?"

అని ఒకరు పోస్ట్ చేయగా, "తర్వాతి ఉద్యోగం కోసం రెజ్యూమ్‌లో పెట్టుకోడానికి పనికొచ్చే పనులు చేస్తున్నాను" అంటూ మరొకరు వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. మరికొందరు డార్క్ హ్యూమర్‌తో కూడిన మీమ్స్‌తో తమ ఆవేదనను పంచుకుంటున్నారు. ఉద్యోగాలు కోల్పోయే అమెరికన్ ఉద్యోగులకు 16 వారాల బేసిక్ పేతో పాటు, పూర్తి చేసిన ప్రతి ఏడాది సర్వీస్‌కు అదనంగా రెండు వారాల వేతనం, 18 నెలల ఆరోగ్య బీమా కవరేజ్ ఇవ్వనున్నట్టు మెటా తెలిపింది. ఒకవైపు ఏఐ రంగంలో అగ్రగామిగా నిలవాలని మెటా ప్రణాళికలు రచిస్తుండగా, మరోవైపు ఉద్యోగుల్లో తీవ్ర అనిశ్చితి, ఆందోళన నెలకొన్నాయి. మే 20 వరకు ఈ ఉత్కంఠ కొనసాగనుంది.

# గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి

ఈ నెల 28వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విశాఖ జిల్లా తర్లువాడ వద్ద ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. ఇది కేవలం ఒక డేటా సెంటర్ కాదు, ఆసియా ఖండానికే కీలకమైన ఏఐ గేట్‌వేగా విశాఖను మార్చబోయే ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో అంతర్జాతీయ టెక్నాలజీ పటంలో విశాఖ నగరానికి శాశ్వత స్థానం లభించనుంది. ఫలితంగా, పోర్టు నగరంగా ప్రసిద్ధి చెందిన విశాఖ, ఇకపై "డేటా సిటీ"గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందనుంది.

**- దేశ చరిత్రలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ**

గూగుల్ ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 1.25 లక్షల కోట్లు) భారీ పెట్టుబడి పెట్టనుంది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో (ఎఫ్‌డీఐ) ఒకటిగా నిలవనుంది. 1 గిగావాట్ సామర్థ్యంతో నిర్మించనున్న ఈ డేటా సెంటర్, రాష్ట్రంలో టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఊతమివ్వనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తుండటంతో, ఇలాంటి భారీ ప్రాజెక్టులు వేగంగా కార్యరూపం దాల్చుతున్నాయి. త్వరలో అందుబాటులోకి రానున్న సబ్–సీ కేబుల్ వ్యవస్థ ద్వారా విశాఖ నుంచి నేరుగా వివిధ దేశాలకు డేటా కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇది డేటా సెంటర్ల ఏర్పాటుకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

**- వేలాది ఉద్యోగాలు, సమగ్ర ఏఐ ఎకోసిస్టమ్**

ఈ భారీ ప్రాజెక్టును తర్లువాడ, అడవివరం, రాంబిల్లి ప్రాంతాల్లో సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో అదానీ కనెక్స్, ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా వంటి సంస్థలు కూడా భాగస్వాములుగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ–గిగావాట్ డిజిటల్ హబ్‌ను నిర్మించాలన్న ప్రభుత్వ దీర్ఘకాలిక లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. గూగుల్ డేటా సెంటర్ కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాదు. ఇది రాష్ట్ర యువతకు వేలాదిగా నాణ్యమైన ఉద్యోగ అవకాశాలను సృష్టించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ ఆపరేషన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైంటిస్ట్, క్లౌడ్ ఆర్కిటెక్చర్ వంటి అధునాతన రంగాల్లో నిపుణులకు భారీగా డిమాండ్ ఏర్పడనుంది. దీంతోపాటు, పవర్ సిస్టమ్స్, కూలింగ్ టెక్నాలజీ, సర్వర్ తయారీ, నెట్‌వర్కింగ్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా ఇక్కడ యూనిట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇది రాష్ట్రంలో ఒక సమగ్రమైన ఏఐ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దారితీస్తుంది.

**- అంతర్జాతీయ హంగులతో అభివృద్ధి**

గూగుల్ ఏఐ క్లౌడ్ సేవలతో విశాఖ ఆసియాలోనే ఒక ప్రధాన కేంద్రంగా మారనుంది. దీంతో ఐటీ స్టార్టప్‌లు, రీసెర్చ్ సెంటర్లు, సెమీకండక్టర్ కంపెనీలు విశాఖకు క్యూ కట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ డేటా సెంటర్లకు అవసరమైన గ్రీన్ ఎనర్జీని సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలు కూడా త్వరలో అందుబాటులోకి రానుండటంతో విశాఖ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. 'వికసిత్ భారత్ 2047' దార్శనికతకు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ కేంద్రంగా మార్చే ప్రయాణంలో గూగుల్ రాక ఒక పెద్ద ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# స్వీయకరణ చేసిన ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నుంచి ప్రారంభమైన సెన్సస్--2027 స్వీయగణన కార్య క్రమంలో భాగంగా జిల్లాలో ముఖ్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేత స్వీయగణన ప్రక్రియ విజయవంతంగా చేపట్టబడింది. ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) భాస్కరరావు ఆధ్వర్యంలో, రవినాయక్ ( జిల్లా కోఆర్డినేటర్, సీఓ) శ్రీనివాస్ (డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్, సీపీఓ ఆఫీస్) సమక్షంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తాను తన స్వీయగణనను పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలు కూడా స్వీయగణన ప్రక్రియ ద్వారా సెన్సస్--2027లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు తమ దేశ అభివృద్ధి కోసం తన బాధ్యతను గుర్తించి స్వీయగణనను పూర్తి చేయడం అవసరమని తెలిపారు. స్వీయగణన ద్వారా ఖచ్చితమైన గణాంకాలు సేకరించబడతాయని, ఇవి భవిష్యత్తు ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. అధికారులు కూడా ఈ సందర్భంగా ప్రజలకు స్వీయగణన ప్రాముఖ్యతను వివరించి, అందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. జిల్లాలో సెన్సస్--2027 స్వీయగణన కార్యక్రమం సజావుగా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు.

# టేకులపల్లిలో ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలు

టేకులపల్లి : మండల కేంద్రంలో జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 333వ ఆరాధన మహోత్సవాలు ( ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం మంగళ తోరణాలతో అందంగా ఆలంకరించిన కమిటీ ఆధ్వర్యంలో జెండా ఊరేగింపు నిర్వహించారు. గోవిందామాంబా సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి అభిషేకాలు నిర్వహించి , వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకి సేవను పురవీధుల గుండా నిర్వహించారు. ఆలయ నిర్వహకులు తౌడోజు భిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాసచారి, గజ్జెల రాంశేఖర్, నోముల భాస్కరాచారి, చంద్రగిరి రాధాకృష్ణ, చిలకమర్రి రామకృష్ణ, ధర్మపురి జనార్ధన చారి, అన్నారపు వెంకటేశ్వర్లు, ధర్మపురి వీర బ్రహ్మాచారి, కటుకోజ్వాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# చలివేంద్రం ప్రారంభం



చండూరు : నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపల్ కేంద్రం వాటర్ ట్యాంక్ సెంటర్‌లో ఆదివారం గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నదని అన్నారు.నిత్యం పరిసర గ్రామాల నుంచి చండూరు పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ప్రతినెల నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఎన్ని పదవులు అనుభవించినా, ఎంత సంపాదించినా ప్రజలకు సేవ చేయటంలోనే ఆనందం ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్, ఖలీల్, షరీఫ్ , మొగుదాల వెంకన్న, కారింగు రామ్మూర్తి, పున్న ధర్మేందర్, భీమనపల్లి శేఖర్, ఐతరాజు మల్లేష్, పందుల సత్యం, బోడ వెంకటేశం, గజ్జల కృష్ణారెడ్డి, బ్యాట్ వెంకన్న, సంగెపు శ్రీనివాసులు, సరికొండ వెంకన్న, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్ధవ్ 'సేన'లో మళ్లీ చీలిక సంకేతాలు..
# బీజేపీ నేతలతో ఎంపీల సమావేశాలు



ముంబై: మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మరో చీలిక ఎదుర్కోనున్నట్లు కనిపిస్తున్నది. ఆయన పార్టీకి చెందిన కొందరు ఎంపీలు బీజేపీ నేతలతో సమావేశం కావడం అనుమానాలకు తావిస్తున్నది. (ఖసనస్త్రుజ ఎస్త్రుఎనవతీుఎ) మరాఠ్వాడా ప్రాంతంలో ఆ పార్టీకి చెందిన ప్రముఖ నేత, మూడుసార్లు లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన సంజయ్ జాదవ్, ముంబైలోని ఉద్ధవ్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీలో జరిగిన కీలక సమావేశానికి గైర్హాజరయ్యారు. అలాగే సేనా భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యవర్గ సభ్యుల మరో సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు.

దీంతో సంజయ్ జాదవ్ గైర్హాజరు పార్టీ వర్గాల్లో ఆందోళనలు రేకెత్తించింది. అప్పటి నుంచి ఆయన అందుబాటులో లేరని పార్టీ వర్గాలు తెలిపాయి.కాగా, శివసేన (యూబీటీ)కి చెందిన హింగోలి నియోజకవర్గం ఎంపీ నాగేష్ పాటిల్ అష్టికర్, యవత్మల్–వషీం నియోజకవర్గం ఎంపీ సంజయ్ దేశ్‌ముఖ్ కలిసి ఇటీవల కేంద్ర మంత్రి ప్రతాపరావు జాదవ్ ఢిల్లీలో ఇచ్చిన విందుకు హాజరయ్యారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను సంజయ్ జాదవ్ ఢిల్లీలో కలిసినట్లు వార్తలు వచ్చాయి.

దీంతో ఏదో రాజకీయ మంతనాలు జరుగుతున్నాయన్న ఊహాగానాలకు మరింత బలం చేకూరింది.మరోవైపు శివసేన (యూబీటీ) అగ్రనాయకత్వం, ఆ పార్టీ ఎంపీల మధ్య సమన్వయం లేనట్లు తెలుస్తున్నది. దీని పట్ల కొందరు ఎంపీలు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శనకు ఇది కారణమని వారు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో కొందరు ఎంపీలు ఇతర పార్టీల వైపు చూస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో ఈ ముగ్గురు ఎంపీలు బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో జరిగిన తిరుగుబాటు శివసేనను చీల్చిన మాదిరిగా నాలుగేళ్ల తర్వాత శివసేన (యూబీటీ)లో మరో చీలిక రావచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పుల్లగా ఉందని దూరం పెడుతున్నారా.?



బరువు తగ్గించేందుకు తీసుకునే ఆహారాల్లో చింతపండు ఉందని నిపుణులు చెబుతున్నారు. తరుచుగా చింతపండును తీసుకుంటే చాలా తొందరగా బరువు తగ్గుతారని చెబుతున్నారు. చింతపండు లేనిదే భారతీయ వంటకాలు పూర్తి అవ్వవు. పుల్లగా ఉండే ఈ చింతపండులో ఎన్నో ఔషద గుణాలున్నాయని నిపుణులు వివరిస్తున్నారు. చింతపండులో మంచి కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు ఇ, కె, సి, బి1, బి2, బి5, బి3, బి6 తో పాటుగా సోడియం, ఐరన్, ఎనర్జీ, జింక్, ఫాస్పరస్, కాల్షియం వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. చింతపండులో ఉండే హైడ్రక్సీ సిట్రిక్ యాసిడ్ మనలో ఫ్యాట్ ప్రొడక్షన్ను తగ్గిస్తుంది. అంతేకాదు ఇందులో ఉండే హెచ్‌సీఏ ఫ్యాట్ నిల్వలకు కారణమయ్యే ఎంజైమ్స్‌కు అడ్డుగా నిలుస్తుంది. చింతపండు తీసుకొంటే వ్యాయామం చేస్తున్నప్పుడు కొవ్వు తొందరగా కరిగేందుకు కూడా ఇది ఎంతో సహాయపడుతుందట. బరువు తగ్గాలనుకొంటే తప్పకుండా ప్రతిరోజూ దీని తీసుకోండి. చింతపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచడానికి ఎంతో ఉపయోగపడుతుంది. బాడీలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను కూడా తగ్గిస్తుంది. అంతేకాదు ఈ చింతపండు గుండె ఆరోగ్యానికి ఎంతో సహాయపడుతుంది. చింతపండును రోజు వారి ఆహారంలో తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. చింతపండులో పాలీఫెనాల్స్, ఫ్లైవనాయిడ్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. అంతేకాదు దీనితో మెటబాలిజం కూడా పెరుగుతుంది. తద్వారా ఆకలి చాలా వరకు

# బలహీనత ఇబ్బంది పెడుతుందా.?



ప్రస్తుత కాలంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరం బలహీనతకు గురవుతుంది. బలహీనత వల్ల ఏ పని కూడా సక్రమంగా చేయలేం ఏకాగ్రత పూర్తిగా దెబ్బ తింటుంది. ఇలాంటి పరిస్థితుల్లో తేలికగా జీర్ణమయ్యేవి, శరీరానికి శక్తి లభించే వాటిని ఎప్పుడూ తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుత కాలంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరం బలహీనతకు గురవుతుంది. బలహీనత వల్ల ఏ పని కూడా సక్రమంగా చేయలేం ఏకాగ్రత పూర్తిగా దెబ్బ తింటుంది. ఇలాంటి పరిస్థితుల్లో తేలికగా జీర్ణమయ్యేవి, శరీరానికి శక్తి లభించే వాటిని ఎప్పుడూ తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో బలహీనతకు కారణం: విటమిన్ బి12 లేకపోవడం వల్ల శరీరంలో బలహీనత ఏర్పడుతుంది. డిప్రెషన్, ఆందోళన కూడా శరీరాన్ని బలహీనం చేస్తాయి. ఇది ఏదో ఒక రకమైన వ్యాధి వల్ల కూడా ఇలా జరుగుతుంది. శరీరంలో బలహీనత ఉంటే ఆహారంలో వీటిని జోడించండి. పచ్చి కూరగాయలు తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు. ఫైబర్ కూరగాయలలో లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. దీంతో పొట్ట త్వరగా నిండడంతో పాటు ఆకలిని ఎక్కువసేపు అదుపులో ఉంచుతుంది. బరువు తగ్గుతుంది. ఊబకాయం పెరగదు. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో పచ్చి కూరగాయలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. లీన్ ప్రొటీన్ తీసుకోండి: శరీర బలహీనతను తొలగించడానికి లీన్ ప్రొటీన్లు అధికంగా ఉండే వాటిని తీసుకోవాలి. దీని కోసం ఆహారంలో సముద్రపు (చేపలను) ఆహారాలను, మాంసం, గుడ్లు వంటి వాటిని చేర్చుకోవచ్చు. ఇంకా ఆకుకూరలు, పెరుగు, కాయధాన్యాలను తీసుకోవచ్చు. లీన్ ప్రోటీన్ గుండెకు చాలా మంచిది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నట్స్, తృణ ధాన్యాలు తినండి: శరీరంలో బలహీనత ఉన్నప్పుడు నట్స్, తృణ ధాన్యాలు తినవచ్చు. ఎందుకంటే వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీని కారణంగా అవి సులభంగా జీర్ణమవుతాయి. మరోవైపు ప్రతిరోజూ నట్స్, తృణ ధాన్యాలును తీసుకుంటే మీ బలహీనత, అలసట తొలగిపోతుంది.

# ఓట్స్ ఇడ్లీతో అనారోగ్యం పరార్.. ఎలా తయారు చేయాలంటే.?



ఓట్స్ ఆరోగ్యానికి మంచిది. వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు అదుపులో ఉంటుంది. అలాగే బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే కాంతమందికి వీటి తినడం నచ్చదు. అలంటివారు వీటిని ఉప్మాగా, ఇడ్లీ లేదా మరేదైన రూపంలో తీసుకోవచ్చు. ఈరోజు ఓట్స్ ఉపయోగించి ఇడ్లీని మీ ఇంటిలోనే ఎలా తయారుచేసికోవాలి.? ఓట్స్ ఇడ్లీ కోసం కావలసినవి: 1 కప్పు ఓట్స్ పొడి, 1/2 కప్పు రవ్వ, 1 తురిమిన క్యారెట్, 1/2 కప్పు పెరుగు, ఆవాలు మరియు జీలకర్ర, మినపప్పు ఢ శనగపప్పు, 1 తరిగిన పచ్చిమిర్చి, కరివేపాకు, 1/2 టీస్పూన్ పండ్ల ఉప్పు, 1 టేబుల్ స్పూన్ నూనె, రుచికి తగినంత ఉప్పు.ముందుగా స్టవ్ ఆన్ చేసుకొని. దానిపై ఒక పాన్? పెట్టండి. అందులో 1 టేబుల్ స్పూన్ నూనె వేడి చేసి, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, శనగపప్పు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి, ఆవాలు వేసుకొని బంగారు గోధుమ రంగులోకి మారే వరకు వేయించాలి. రవ్వను టెంపరింగ్‌లో వేసి 2 నిమిషాలు రోస్ట్ చేస్తూ, కలుపుతూ, తరువాత, తురిమిన క్యారెట్‌ను వేసి, మిశ్రమం బాగా కలిసే వరకు మరో 2 నిమిషాలు వేయించాలి. పాన్?లో ఓట్స్ పొడి వేసి అందుకో ఉప్పు వేసి బాగా కలిపి, ఆ మిశ్రమాన్ని మంచి వాసన వచ్చేవరకు వేయించాలి. తర్వాత కొద్దిగా చల్లబరచాలి. మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకొని పెరుగు వేసి మందపాటి పిండిలా కలపండి. పిండి చాలా మందంగా ఉంటే, కావలసిన స్థిరత్వాన్ని పొందడానికి కొద్దిగా నీరు కలపండి. 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. ఆవిరి పట్టే ముందు, పిండికి 1/2 టీస్పూన్ ఫ్రూట్ సాల్ట్ లేదా బేకింగ్ సోడా జోడించండి. బుడగలు ఏర్పడే వరకు మెత్తగా కలపండి. ఇడ్లీ పాత్ర అచ్చులపై కొద్దిగా నూనె రాసి, పిండిని వాటిలో పోయాలి. ఇడ్లీలను ఇడ్లీ కుక్కర్ లేదా స్టీమర్‌లో 10-12 నిమిషాలు మీడియం మంట మీద ఉడికించాలి. ఉడికిన తర్వాత, ఇడ్లీలను అచ్చుల నుంచి తొలగించండి. రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనం ఓట్స్ ఇడ్లీ రెడీ. రుచి కోసం కొబ్బరి చట్నీ లేదా సాంబార్‌తో వేడిగా తినండి.

# గింజ గింజలో ఆరోగ్యం

## అద్భుత ప్రయోజనాలు



వేసవి కాలంలో విరివిగా లభించే పుచ్చపండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఎండలో దాహార్తిని తీర్చేందుకు ముందు వరుసలో ఉంటుంది పుచ్చపండు. అయితే, మనందరం ఈ పండు తినేసి గింజలు ఊసేస్తాం. కానీ, అది చాలా పొరపాటు అంటున్నారు నిపుణులు. ఎందుకంటే పుచ్చకాయ గింజలు అంత రుచిగా ఉండకపోయినా గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతున్నారు. పుచ్చపండులోని నీరు శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. మూత్రపిండాలు, మూత్రనాళాల్లో ఇబ్బందులు ఉన్నవారికి పుచ్చపండు ఓ వరం లాంటిదని నిపుణులు చెబుతున్నారు.. భోజనం తర్వాత పుచ్చపండు రసం తాగడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఊబకాయాన్ని తగ్గించడంలో ఇది ఎంతో తోడ్పడుతుంది. పుచ్చపండు గింజల్లో విటమిన్స్‌తో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, పాస్పరస్, కాపర్, జింక్, మాంగనీస్ సమృద్ధిగా ఉంటాయి. ఈ గింజల్లో ఉండే అమైనో ఆసిడ్స్ రక్తనాళాలను వెడల్పు చేసి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తాయి. పుచ్చగింజల్లో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. పుచ్చపండులో విటమిన్ ఎ, బి, సి, ఐరన్ సమృద్ధిగా లభిస్తాయి..పుచ్చకాయ గింజలలో కాల్షియం కూడా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ఎముకలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఎముకలు కాకుండా, కండరాల పనితీరును పెంచడంలో, నరాలను చురుకుగా ఉంచడంలో ఉపయోగకరంగా ఉంటుంది. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ అనే పదార్థం పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తిని పెంచుతుంది. పుచ్చకాయ గింజల్లో ఉండే లైసిన్ మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. అంతేకాదు.. పుచ్చకాయ గింజల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది.. ఇది లైకోపీన్ వల్ల క్యాన్సర్ కణాలను నియంత్రిస్తుంది. మెదడు నరాలను బలపరుస్తుంది. కామెర్లు వంటి సమస్యలలో పుచ్చకాయ గింజలను తీసుకోవడం వల్ల చాలా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ గింజల్లో ప్రొటీన్, ఐరన్, మెగ్నీషియం, జింక్, కాపర్ పుష్కలంగా ఉంటాయి.. ఇవి జుట్టు నాణ్యతను మెరుగుపరుస్తాయి. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు రాలడం, డ్యామేజ్‌ని నిరోధించడంలో సహాయపడతాయి. తరచూ పుచ్చకాయ గింజలు తినటం వల్ల ముఖం కాంతివంతంగా మారుతుంది. ముడతలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. చర్మం పొడిబారకుండా కాపాడుతుంది.

# మధుమేహానికి దివ్య ఔషధం ఈ పండు



ఎరుపు అరటి.. షుగర్ బాధితులకు దివ్య ఔషధం ఈ పండ్లు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇందులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్నాయని నిపుణులు చెబుతున్నారు. సాధారణ అరటి కంటే ఎరుపు అరటి పండులో ఎక్కువ పోషకాలు ఉన్నాయని అంటున్నారు. ఎరుపు అరటిలో బీటా కెరోటిన్, విటమిన్ సి, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీని తీసుకోవడం వల్ల మధుమేహంతో పాటుగా శరీరానికి మరెన్నో లాభాలు కలుగుతాయని చెబుతున్నారు. ఎరుపు అరటి పండును తరచూ తీసుకోవటం వల్ల కంటిచూపును మెరుగుపరుస్తుందని నిపుణులు అంటున్నారు. దృష్టి లోపాలను నివారిస్తుంది. మహిళల్లో ఎక్కువగా వచ్చే రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. నరాలను బలపరుస్తుంది. అంతేకాదు..కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడుతుంది.ఎరుపు రంగు అరటి పండు తరచూ తీసుకోవటం వల్ల అజీర్తి, పైల్స్, దృష్టి లోపాలను తొలగిస్తుందని నిపుణులు చెబుతున్నారు.. రోజుకు ఓ అరటి పండును 21 రోజుల పాటు తీసుకుంటే దృష్టి లోపాలతో పాటు విటమిన్ సి లోపం తొలగిపోతుంది. ఎరుపు అరటితో జీర్ణక్రియ మెరుగవుతుంది. శరీరానికి శక్తిని ఇస్తుంది, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎరుపు రంగు అరటి పండ్లకు పంటి నొప్పులను దూరం చేసే గుణం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఛాతిలో మంటతో ఇబ్బంది పడేవారు.. రోజుకో ఎరుపు అరటిని తీసుకోవచ్చునని సూచిస్తున్నారు. దీంతో ఛాతి, కడుపులో మంట సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా సంతానలేమి సమస్యలను తగ్గించడంలో ఎరుపు అరటి పండు అద్భుత మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. ఎరుపు రంగు అరటిలో ఐరన్, క్యాల్షియం అధికం. సంతానం కోసం ఎదురుచూసే దంపతులు రోజు ఓ ఎరుపు అరటిని తీసుకుంటే శరీరంలో జీవకణాల ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా గర్భం దాల్చడం సులభం అవుతుందని అంటున్నారు. ఎరుపు అరటి పోషకాల గని అయినప్పటికీ, కొంతమంది వ్యక్తులు దీన్ని జాగ్రత్తగా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా షుగర్ పేషెంట్స్. అరటిపండులో చక్కెర పరిమాణం ఎక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారు దీన్ని తీసుకోవడానికి ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. మలబద్ధకం ఉన్నవారు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు మాత్రమే తీసుకోవటం ఉత్తమం.

# బార్లీ నీళ్లు తాగితే కొలెస్ట్రాల్ ప్రాబ్లమ్ పరార్..!



బార్లీ వాటర్‌తో బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫోలేట్ (ఒక%దీ విటమిన్), ఇనుము, రాగి, మాంగనీస్ అధికంగా ఉన్నాయి. ఇవన్నీ శరీరంలోని అవయవాలపై ఆక్సీకరణ ఒత్తిడిని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తూ ఆరోగ్యకరమైన కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా ఇది శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించడానికి చక్కటి ఔషధంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. బార్లీ వాటర్‌లోని ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియ ప్రక్రియను మెరుగు చేస్తుంది. త్వరగా ఆకలి వేయకుండా ఎక్కువ టైమ్ కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారంతో పాటుగా, వ్యాయామం చేస్తూ బార్లీ నీరు తీసుకోవటం ఈజీగా బరువు తగ్గొచ్చు అంటున్నారు నిపుణులు. బార్లీలోని ఫ్రీ-రాడికల్ లక్షణాలతో పాటు, విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఇందులోని ఫైబర్, పేగు కదలికలకు, జీర్ణక్రియకు సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి బార్లీ నీటిలో కరిగే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. బార్లీ నీరు రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. బార్లీ నీరు తక్కువ గ్లైసెమిక్ కలిగి ఉంటుంది. ఇది ముధుమేహం ఉన్నవారికి ప్రయోజనకంగా ఉంటుంది. బార్లీ నీరు రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. బరువు తగ్గేందుకు కూడా బార్లీలోని ఫైబర్ కంటెంట్ సహాయపడుతుంది. ఇది క్యాలరీలను తగ్గించేందుకు, బరువును తగ్గించేందుకు ముందుంటుంది. బార్లీ నీరు మూత్రపిండాలలో రాళ్లకు సహజ నివారణగా ఉపయోగపడుతుంది. ఎముకల ఆరోగ్యానికి బార్లీలోని కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు సహకరిస్తాయి. పోషకాలతో నిండిన బార్లీ నీటిని తీసుకోవడం వల్ల హైడ్రేటెడ్‌గా ఉండటానికి వీలుంటుంది. దీనిలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి తోడ్పడుతుంది. బార్లీలో ఫెరులిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శరీరంలో కణతులు పెరగకుండా చేస్తుంది. బార్లీలో లభించే యాంటీఆక్సిడెంట్ల ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్ కణాలు పునరుత్పత్తి జరగకుండా నిరోధిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. బార్లీ శరీరంలో అధిక నీటిని తొలగిస్తుంది. మూత్ర సంబంధ సమస్యలను కూడా అదుపులో ఉంచుతుంది.

## ఘట్కేసర్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ హాస్టల్ బాట



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలోని సంక్షేమ వారోత్సవాలలో భాగంగా, ఘట్‌కేసర్‌లోని ఎస్‌సి బస్తీలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "హాస్టల్ బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. గోపి చంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు బస్తీ ప్రజలతో సమావేశమై విద్యార్థుల హాస్టల్ ప్రవేశాలు, సంక్షేమ పథకాలు, హాస్టళ్లలో అందిస్తున్న సౌకర్యాలు విద్యార్థుల కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లలో చేరి మెరుగైన విద్యను అభ్యసించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు మహేష్, క్రాంతి, డెన్యా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకున్న : నటుడు బాబీ సింహా

**స్వాగతం పలికిన మండలి వెంకట్రామ్**

**కుటుంబ సమేతంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు**



మోపిదేవి (ప్రశ్న న్యూస్) కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ సినీ పరిశ్రమల్లో హీరోగా, విలనుగా విజయవంతంగా రాణిస్తున్న వాల్తేరు వీరయ్య ఫేమ్ నటుడు బాబీ సింహా ఆదివారం సుప్రసిద్ధ మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, స్వాగతం పలికారు. చిన్ననాటి స్నేహితుడు విస్సంశెట్టి కృష్ణమూర్తి నాయుడుతో పాటు, తమ కుటుంబ సమేతంగా దేవస్థానానికి విచ్చేసిన బాబీ సింహా తమ ఇలవేల్పు సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి నాగపుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా వారిని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధు, ముఖ్య అర్చక బుద్ధ సతీష్ వేద పండితులు సత్కరించి స్వామివారి ప్రసాదం, చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా బాబీసింహాను మండలి వెంకట్రామ్, జిల్లా కర్రసాము అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి పవన్, నున్న వెంకట సుబ్బారావు, చిలక శ్రీను, గుర్విందపల్లి అనీల్, కోసూరు నవీన్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మస్తాన్, ప్రియదర్శిని విద్యాలయం కరస్పాండెంట్ నర్రా రాంబాబు, మెరకనపల్లి నరేష్, దివి శ్రీను, కమ్మిలి సాయి భార్గవ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వై.వి.బి.రాజేంద్రప్రసాద్ జాతీయ ఉపాధ్యక్షుడు.



అమరావతి (ప్రశ్న న్యూస్ )తెలుగుదేశం పార్టీ నూతనంగా ప్రకటించిన కమిటీలలో జాతీయ ఉపాధ్యక్షునిగా నియమించినందుకు అమరావతి లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి, పార్టీ పటిష్టత, భవిష్యత్ పార్టీ కార్యక్రమాలు గూర్చి చర్చించిన రాజేంద్రప్రసాద్,ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కోటి పైన సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ పైన ఉందని నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారని, అదేవిధంగా పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణను, ప్రజల్లోకి తీసుకువెళ్లి,యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేసే విధంగా చూసుకోవాలని, అలాగే పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టత కోసం కూడా గతంలో మాదిరే కృషి చేయాలని చంద్రబాబు ఆదేశించారని రాజేంద్రప్రసాద్ తెలిపారు.అలాగే రాష్ట్రాన్ని ఒక ప్రక్క అభివృద్ధి చేస్తూనే, మరోవైపు పేద,బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకు వెళుతుందని, జగన్మోహన్ రెడ్డి సృష్టించే మాయా ప్రపంచంలోకి మళ్ళీ ప్రజలు ఎవరు వెళ్లవద్దని రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు





మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ ) ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు మేడ్చల్ లోని శ్రీ వాసవి మాత దేవస్థానం స్థలంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రావణ్ గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఆర్యవైశ్య మహిళలు గంగ జలాన్ని కలశాల తో పాటు పంచామృతలతో అమ్మవారికి అభిషేకం చేశారు. ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చన,అమ్మవారి జీవిత చరిత్ర మరియు అష్టోత్తరం పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు.పూజలో కూర్చున్న భక్తులకు అన్ని ఏర్పాట్లను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .పూజలో కూర్చున్న భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు.అనంతరం అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.శ్రీ వాసవి మాత దేవాలయానికి సహకరించిన ట్రస్ట్ సభ్యులను సన్మానించి దేవస్థాన పేరును ప్రకటించారు.సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంచే శోభాయాత్ర అయ్యప్ప ఆలయం నుండి ప్రధాన విధుల గుండా కోలాట కార్యక్రమాలతో అంగరంగా వైభవంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బద్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి,కోశాధికారి గోలి శ్రీధర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సఖిలం వెంకటేష్,కోశాధికారి యాద రాంచందర్, మహిళ అధ్యక్షురాలు సంగీత, ప్రధాన కార్యదర్శి సవిత,కోశాధి కారి సునీత, యూత్ అధ్యక్షుడు వెంకట్, ప్రధాన కార్యదర్శి నాగేష్, కోశాధికారి అవినాష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నరసింహస్వామి జయంతి ఉత్సవాలు

యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.26వ తేదీ నుండి ఈ నెల 30వ తేదీ వరకు జయంతి ఉత్సవాలు జరగనున్నాయి.ఆదివారంమొదటి రోజు జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం విష్వక్సేన పూజ,స్వస్తివాచనం,వాసు దేవ పుణ్యాహవచనం,ఋత్విగ్వరణము,కుంకుమార్చన,లక్ష్మీ నరసింహ స్వామి అలంకారం సేవ లో యాగశాల ప్రవేశం,మృత్సంగ్రహణం,అంకురార్పణ,మండప ద్వారా తోరణ పూజ,అగ్ని ప్రతిష్ట,మూర్తి కుంభ ఆరాధన,మూల మంత్ర,మూర్తిమంత్ర హోవనములు,నిత్యా పూర్ణాహుతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ భవాని శంకర్,ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి,ఆలయ





అధికారులు, భక్తులు పాల్గొన్నారు.సాయంత్రం నిత్య హోవనములు,లక్ష్మీ నృసింహ సుదర్శన మూల మంత్ర

# హైదరాబాద్ రహదారులపై కనిపించని చెట్లు

- హైదరాబాదును ఎడారి నుండి జంగల్ గా చేసేది ఎప్పుడో
- మొక్కలు నాటి చెట్లుగా పెంచడంలో పూర్తిగా విఫలమైన అధికార యంత్రాంగం
- రోజురోజుకు పెరుగుతున్న వాహనాలు తీవ్రమవుతున్న పొల్యూషన్
- ప్రతి ఇంటి ముందు స్థలం ముందు కచ్చితంగా రెండు చెట్లు పెంచాల్సిందే
- హైదరాబాద్ భవిష్యత్ తరాలను మర్చిపోతే జీవనం గగనమే
- ప్రభుత్వం, పాలకులు కళ్ళు తెరిస్తేనే భవిష్యత్తుకు బంగారు బాట

**(గౌటి రామకృష్ణ - ప్రశ్న న్యూస్)**

గ్రేటర్ నగరంగా పేరు గాంచిన హైదరాబాద్ నేడు తీవ్రమైన కాలుష్య సమస్యతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్య, తగ్గిపోతున్న పచ్చదనం ఇవి రెండూ కలిసి నగర ప్రజల ఆరోగ్యంపై పెద్ద ముప్పుగా మారుతున్నాయి. ఒకప్పుడు చెట్లతో నిండిన వీధులు, చల్లని గాలులతో ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ ఇప్పుడు కాంక్రీట్ అడవిగా మారిపోతోంది. గ్రేటర్ పరిధిని విస్తరిస్తున్నారు కానీ మొక్కలు నాట్లి చెట్లను పెంచే పరిధిని విస్తరించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందుతున్నారు.ప్రతిరోజూ నగరంలో వేల సంఖ్యలో కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి వెలువడుతున్న పొగ గాలిని విషపూరితంగా మార్చుతోంది. అయితే ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన పచ్చదనం పెంపుపై అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో చెట్ల నాటడం కేవలం కాగితాలకే పరిమితమైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులుచెట్లు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించి పెంచడం కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. కానీ నగరంలో నాటిన మొక్కలు కొద్ది రోజుల్లోనే ఎండిపోవడం, వాటి చుట్టూ రక్షణ లేకపోవడం, నీటి సరఫరా లేకపోవడం వంటి అనేక సమస్యలు తరచూ కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి చూస్తుంటే మొక్కలు నాటడం కూడా కేవలం ప్రచార కార్యక్రమంగా మారిపోయిందనే అనుమానాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.వాహనాల కాలుష్యాన్ని తగ్గించాలంటే బ్యాటరీ వాహనాలపై దృష్టి పెట్టడం అవసరం అయినప్పటికీ, అంతకంటే ముఖ్యమైనది పచ్చదనం పెంపు. చెట్లు గాలిని శుద్ధి చేస్తాయి, ఉష్ణోగ్రతలను నియంత్రిస్తాయి, ఎండాకాలంలో వేడిని

**ఒక చెట్టు కూడా లేకుండా ఉన్న బోడుప్పల్ రహదారి**




తగ్గిస్తాయి హైదరాబాద్ నగరానికి జీవం పోస్తాయి. అయినప్పటికీ హైదరాబాద్ నగరంలో చాలా ప్రధాన రహదారులపై చెట్లు కనిపించకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం.ప్రస్తుతం పరిస్థితి చూస్తే, ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణను సీరియస్‌గా తీసుకుంటున్నట్లు అసలు కనిపించడం లేదు. పాలకులు, అధికారులు కేవలం ప్రకటనలకే పరిమితమైపోతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. నగరాన్ని అభివృద్ధి పేరిట విస్తరించేటప్పుడు పచ్చదనాన్ని పూర్తిగా విస్మరించడంతో భవిష్యత్తుకు చాలా ప్రమాదకరం అన్న విషయాన్ని పాలకులు మర్చిపోయారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి ఇంటిముందు, స్థలం ముందు కచ్చితంగా కనీసం రెండు చెట్లు తప్పనిసరిగా పెంచాలని కఠిన నిబంధనలు అమలు చేస్తే పరిస్థితి మారే అవకాశం ఉంది. అలాంటి నిబంధనలు పాటించని వారిపై భారీ జరిమానాలు లేదా డబుల్ టాక్స్ విధిస్తే ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించే అవకాశం ఉంటుంది.అదే సమయంలో ఇప్పటికే ఉన్న చెట్లను కాపాడడం కూడా అత్యంత కీలకం. రహదారి విస్తరణలు, నిర్మాణాల పేరిట చెట్లను నరికి వేయడం ఆపాల్సిన అవసరం ఉంది. చెట్లు లేకుండా నగరంలో ప్రజలు జీవించలేరని పాలకులు గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.ప్రజలు కూడా తమ బాధ్యతను గుర్తించాలి. ఒక్కో కుటుంబం కనీసం ఒకటి లేదా రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెంచితే నగర రూపురేఖలు మారిపోవచ్చు. ప్రభుత్వం, అధికారులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే హైదరాబాద్ మళ్లీ పచ్చని నగరంగా మారి జంగల్ హైదరాబాద్ గా పచ్చదనంతో నిండిపోతుంది.

మొత్తానికి, కాలుష్య సమస్యకు పరిష్కారం కేవలం సాంకేతిక పరిజ్ఞానంలో కాదు ప్రకృతిలోనే ఉందని చెట్లు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా మాత్రమే హైదరాబాద్‌ను నిజమైన అర్థంలో "అడవి నగరం"గా మార్చే అవకాశం ప్రజా ప్రతినిధుల పైననే ఉంది. పాలకులు కళ్లుతెరిచి మొక్కలు నాటి చెట్లుగా పెంచే రోజును గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# బంటుమిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ గుడమ్ (గిడ్డంగి) శంకుస్థాపన

**పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**

పెడన (ప్రశ్న న్యూస్) బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలో బంటుమిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ గుడమ్ (గిడ్డంగి) శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహన కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య తో కలిసి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల సంక్షేమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కీలకమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సంఘాల పాలకవర్గం సమర్థవంతంగా పనిచేయడం ద్వారా రైతులకు మెరుగైన సేవలు, ఆర్థిక సహాయం అందించవచ్చని, తెలిపారు.కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ, సహకార సంఘాల ద్వారా రైతులకు సకాలంలో రుణ సౌకర్యాలు, వ్యవసాయ ఇన్‌పుట్‌లు అందించడంలో పాలకవర్గ సభ్యుల బాధ్యతలు అత్యంత కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవహారాలు, రైతులకు అందించే సేవలు ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై వివరణాత్మక ప్రజెంటేషన్‌లు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గున్నారు.



# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు

**108 కలశాలతో అమ్మవారికి అభిషేకం**

**గోపూజ,సామూహిక వాసవి పారాయణం,కుంకుమార్చన**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం, మహిళా విభాగం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గోపూజ, సామూహిక వాసవి పారాయణం, కుంకుమార్చన, 108 కళాశాలతో అమ్మవారికి జలాభిషేకం, పంచామృత అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,సిద్ది బిక్షపతి,నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్, జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ అందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలు తెలిపారు వాసవి మాత చూపిన అహింస మార్గం ధర్మరక్షణ త్యాగనిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శమని సమాజసేవలో వైశ్యులు ముందు వరుసలో ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య, ఎర్రం శ్రీనివాస్, కొమరవెల్లి శంకరయ్య,ఎన్ సి సంతోష్, సూర ఆంజనేయులు,గంగిశెట్టి వెంకటేశం,భద్రయ్య, కాశీనాథ్, రాజేశం,కైలాస ప్రశాంత్,ఉమేష్, రమేష్,వాసవి క్లబ్ సభ్యులు, మహిళలు,చిన్నారులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిద్ధిపేట జూనియర్స్ గర్ల్స్ ఫుట్బాల్ జట్టుకు జెర్సీ ఆవిష్కరణ



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్ధిపేట జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్స్ గర్ల్స్ ఫుట్బాల్ జట్టుకు జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 27 నుంచి 29 వరకు మంచిర్యాల జిల్లా రామకిష్టాపూర్ టాగోర్ ఫుట్బాల్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లే జిల్లా జట్టుకు అసోసియేషన్ అధ్యక్షుడు రాంగారి గణేష్ జెర్సీని ఆవిష్కరించి క్రీడాకారిణులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులు ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఐ ఎస్, కోచ్ ఆర్. నరసింహాతో పాటు జీఎఫ్సీ సభ్యులు చందు, చక్రపాణి, ఎల్లయ్య, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ మను చౌదరి**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రెస్ మీట్ ఏర్పాటు మాట్లాడుతూజనాభా లెక్కల స్వీయ గణన ఈనెల 26 నుండి మే 10 వరకు ఉంటుందని ఇప్పుడు ప్రజలే తమ వివరాలను తామే నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది! ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా మీ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలన్న https://se.census.gov.inSelf Enumeration (HLO) Login వద్ద తెలంగాణ ఎంపిక చేసి, కాపచ్చా ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడింగ్స్ క్లిక్ చేయాలని సూచించారు.వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ మొత్తము 15 నిమిషాల్లో పూర్తి అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై ప్రొసీడింగ్స్ క్లిక్ చేయాలని తరువాత మీకు నచ్చిన భాషను ఎంచుకోవాలని, మీ జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, మీ ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాలని, ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలని సూచించారు. సబ్మిట్ చేసిన తరువాత హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ ఈ ఐడి వస్తుందని తెలిపారు. దాన్ని స్క్రీన్షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచుకోవాలని తెలిపారు. మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఏసీ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారన్నారు. స్వయంగా నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ ఈ నెల 26 నుండి మే 10 వరకు జిల్లాలో స్వీయ గణన కార్యక్రమం కొనసాగుతుందని ఇందులో జిల్లాలోని ప్రతి ఒక్కరూ పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రతి ఇంటి సమాచారం నమోదు చేయబడుతుందని, ఇంటి పరిస్థితి సౌకర్యాలు ప్రాథమిక సమాచారం సేకరించబడుతుందన్నారు. స్వీయ గణన ఆన్లైన్ పోర్టల్ వెబ్సైటును సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఈనెల 26 నుండి మే 10 వరకు జరిగే గణనలో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినప్పుడు మీ ఐడి తెలియపరచాలని తెలిపారు.జనగణన వల్ల ప్రతి ఒక్కరి భవిష్యత్తు కార్యచరణ విధానాలకు ఖచ్చితమైన ఆధారం, వనరుల సరి అయిన పంపిణీ, ప్రణాళికలు, మెరుగైన సౌకర్యాలు పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తమ ప్రాంతాల అభివృద్ధికి సహాయ, సహకారాలు పథకాల అమలు జనాభా గణాంకాలు ద్వారా వెల్లడించడం జరుగుతుందన్నారు, మీ సమాచారం పూర్తిగా సురక్షితంగా ఉంటుందని గోప్యంగా ఉంచబడుతుందని, పేర్లు గుర్తింపు బహిర్గతం చేయబడవని కలెక్టర్ అన్నారు.సర్వే సిబ్బంది గుర్తించబడిన వారు వచ్చినప్పుడు ఖచ్చితమైన సంపూర్ణమైన వివరాలు ఇవ్వాలని, మీరు సరియైన సమాచారం భవిష్యత్తులో అనేక విధాలుగా ఉపయోగపడుతుందని జనాభా గణనలో గర్వంగా పాల్గొనాలని, దేశ అభివృద్ధికి సహకరించాలని అన్నారు.జిల్లాలో ఈ జనాభా గణన కార్యక్రమం నిర్వహణ కోసం సిబ్బందిని నియమించడం జరిగిందని వారికి రెండు దఫాలుగా శిక్షణ పూర్తి చేయడం జరిగిందనీ, ఈ జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# ఇక్కడ లంచాలు ఇస్తేనే పనులు జరుగుతాయా.?

**గజ్వేల్ మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలు**

**అధికారులపై చర్యలకు సీపీఐ డిమాండ్**

**ముడుపులు లేకుండా పనులు జరగవని ఆరోపణలు**

**విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరిక**





గజ్వేల్( ప్రశ్న న్యూస్ ) గజ్వేల్ మున్సిపాలిటీలో అవినీతి పెరిగిందని ఆరోపిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి మాజీ సభ్యుడు బట్టు దయానంద రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో ఏ పని చేయించుకోవాలన్నా ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయాలు నిజమేనని ఆయన పేర్కొన్నారు. చిన్నస్థాయి ఉద్యోగి నుండి కమిషనర్ వరకు చేయి తడుపుతేనే పనులవుతున్నాయని లేకుంటే పెండింగ్ అనే పదం అధికారులు నోటి నుండి వస్తుందని ఈ అంశంపై ఉన్నతాధికారులు, ఏసీబీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. కమిషనర్ సైతం చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తూ ఆయన కూడా అవినీతిపరులకు సహకారం అందిస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, గజ్వేల్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ ప్రభావం కొనసాగుతుండటంతో పరిపాలనలో స్పష్టత లేకుండా పోతుందని ఆయన అన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఈ సమస్యను సీరియస్‌గా తీసుకొని అధికారులను నియంత్రించాలని కోరారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై జోక్యం చేసుకుని, అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులచే దాడులు చేపించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికారులు డబ్బుకే ప్రాధాన్యత ఇవ్వకుండా, మానవతా విలువలను పాటిస్తూ ప్రభుత్వానిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.ఇప్పటికైనా పరిస్థితి మారకపోతే, సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ సీపీఐ ఇన్‌చార్జ్ శివలింగ కృష్ణ, పట్టణ కార్యదర్శి స్వర్గం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# నాచారం లో ఘనంగా వాసవి మాత జయంతి





నాచారం(ప్రశ్న న్యూస్) ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి సందర్భంగా వాసవి జయంతి వేడుకలు నాచారం లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ ఆధ్వర్యంలో సాయి బాబా దేవాలయంలో వాసవి మాత కు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన వాసవి మాత పారాయణం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వాసవి మాత జయంతిని ఈ ఏడాది ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నాచారం ఆర్యవైశ్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ(బండల), గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ, జనరల్ సెక్రటరీ బొగ్గారపు రమేష్, కోశాధికారి ఏగిన భాస్కర్, జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షులు గౌరీశెట్టి నరేందర్, పుల్లూరి లక్ష్మణ్, సలహాదారులు, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# బోయినిపల్లి మండల కేంద్రంలో ఘనంగా హిందూ మహా సమ్మేళనం

**- యువతలో ధార్మిక చైతన్యం పెంపొందించాలి - వక్తలు**

**- హిందూ సమాజ ఏకత్వమే లక్ష్యం దిశగా బోయినిపల్లి హిందూ సమ్మేళనం**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం హిందూ మహా సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. హిందూ సమాజ ఐక్యతను బలపరచడం, సనాతన హైందవ ధర్మ పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పవన్ కుమార్ శర్మ,డాక్టర్ భీమనాథుని శంకర్ విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజం ఏకమై ముందుకు సాగితేనే సాంస్కృతిక విలువలు పరిరక్షించబడతాయని, యువత ధార్మిక చైతన్యంతో సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ సమ్మేళనంలో మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి హిందూ బంధువులు, ప్రముఖులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పండితుల ఉపన్యాసాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించగా, సమాజ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణకు సంబంధించిన అంశాలపై విశేషంగా చర్చించారు.సమాజంలో ధార్మిక చైతన్యం పెంపొందించడమే కాకుండా, సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడే దిశగా ఈ మహా సమ్మేళనం ఒక వేదికగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# చేపలు మృత్యువాత






మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధి గుండ్ల, నీళ్ల చెరువు పరిసర ప్రాంతాల్లో నిర్మించిన విల్లాస్ నుంచి డ్రైనేజీ నీటిని సెవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లేకుండానే మురుగు నీటిని చెరువులో కలపడం వల్ల నీటి నాణ్యత క్షీణించి, చేపలు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులోకి చేరుతున్న కలుషిత నీటిలో రసాయనాలు, బ్యాక్టీరియా, విషపూరిత పదార్థాలు అధికంగా ఉండటంతో నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోయితున్నాయని దింతో చెరువుపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేపల మరణంతో చేపల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాటు వేటకు వెళ్లే మత్స్యకారులకు ఆదాయం లేకుండా పోతోందని లక్షల్లో నష్టం వాటిల్లుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, విల్లాస్ నుంచి వచ్చే డ్రైనేజీ నీరు నేరుగా చెరువులో కలుస్తుండటంతో నీరు నల్లగా మారి దుర్వాసన వల్ల చెరువుల్లో చేపల మృతికి కారణమయ్యాయని తెలిపారు. ఈ సమస్యపై కాలుష్య నియంత్రణ శాఖ, స్థానిక మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు.

## ఒకవైపు కేసు.. మరోవైపు అషు రెడ్డి వార్నింగ్..

# అసలేం జరిగింది?



బిగ్‌బాస్ ఫేమ్, సోషల్ మీడియా స్టార్ అషు రెడ్డిపై భారీ మోసం కేసు నమోదు కావడం టాలీవుడ్‌లో కలకలం రేపుతోంది. ప్రేమ, పెళ్లి పేరుతో ఓ యువకుడి నుంచి రూ. 9.35 కోట్లతో పాటు కిలోల కొద్దీ బంగారం కాజేశారని ఆరోపణలు రావడంతో ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అషు రెడ్డి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఘాటుగా స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని, వాటిలో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. తన అనుమతి లేకుండా తప్పుడు వార్తలు ప్రసారం చేసే మీడియా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఇతరుల వ్యక్తిగత జీవితాలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. "నా గురించి అసత్యాలు ప్రచారం చేసే ఏ ఛానెల్ పైనైనా చట్టపరంగా ముందుకెళ్తాను" అని అషు రెడ్డి తన పోస్టులో స్పష్టం చేశారు. ఒకవైపు బాధితుడి తండ్రి పక్కా ఆధారాలతోనే పోలీసులను ఆశ్రయించామని చెబుతుండగా, మరోవైపు అషు రెడ్డి ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించడం గమనార్హం. దీంతో ఈ కేసులో అసలు వాస్తవాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.





# 3 రోజుల్లో రూ.10 కోట్లు...

## రీ రిలీజ్ లోనూ దుమ్మురేపుతున్న ప్రభాస్ 'డార్లింగ్'

టాలీవుడ్ అగ్రహీరో ప్రభాస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన పాత సినిమాలు కూడా రీ-రిలీజ్ అయి బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తున్నాయి. 16 ఏళ్ల క్రితం వచ్చిన 'డార్లింగ్' చిత్రం తాజాగా 4ఖ వెర్షన్‌లో రీ-రిలీజ్ అయి సంచలనం సృష్టిస్తోంది. ఈ సినిమా కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 10.44 కోట్ల గ్రాస్ వసూలు చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది..ప్రభాస్, కాజల్ అగర్వాల్ జంటగా నటించిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రానికి ఎ. కరుణాకరన్ దర్శకత్వం వహించారు. 2010 ఏప్రిల్ 23న విడుదలైన ఈ సినిమా, సరిగ్గా 16 ఏళ్ల తర్వాత అదే తేదీన (2026 ఏప్రిల్ 23) 4ఖ క్వాలిటీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 7.59 కోట్లు వసూలు చేసి, తెలుగులో రీ-రిలీజ్ అయిన చిత్రాల్లో రెండో అతిపెద్ద ఓపెనింగ్ సాధించిన సినిమాగా రికార్డు సృష్టించింది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (హ్ఎజజ) పతాకంపై బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించారు. తాజా రీ-రిలీజ్‌ను కేదార్ ఫిల్మ్స్ పంపిణీ చేసింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమాకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. థియేటర్ల వద్ద అభిమానులు పెద్ద ఎత్తున కటౌట్లు, బాణాసంచాతో సంబరాలు చేసుకుంటున్నారు. ఈ వసూళ్లు చూస్తుంటే 'డార్లింగ్' క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని స్పష్టమవుతోంది.

## 'మైసా' కోసం రంగంలోకి

# రష్మిక..





## కేరళలో హై వోల్టేజ్ యాక్షన్ షెడ్యూల్!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్ర యూనిట్ కేరళలో కీలకమైన 15 రోజుల యాక్షన్ షెడ్యూల్‌ను ప్రారంభించింది. ఈ షెడ్యూల్‌లో రష్మికపై హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ సినిమాలోని యాక్షన్ ఘట్టాల కోసం రష్మిక తీవ్రంగా శ్రమించారు. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా స్టంట్ అండ్ కంబాట్ బూట్‌క్యాంప్‌లో పాల్గొన్నారు. ఆమె అక్కడ రోజుకు ఎనిమిది గంటల పాటు కఠిన శిక్షణ తీసుకున్నారు. చేతులతో పోరాటం, అధునాతన స్టంట్ టెక్నిక్స్ వంటివి నేర్చుకున్నారు. ఈ శిక్షణ తర్వాతే ఆమె కేరళ షెడ్యూల్‌లో జాయిన్ అయ్యారు. ఈ చిత్రంలో రష్మిక ఒక గోండు తెగకు చెందిన యువతి పాత్రలో కనిపించనున్నారు. శారీరక దృఢత్వంతో పాటు భావోద్వేగాలను కూడా పండించాల్సిన పాత్ర ఇది. భారతీయ సినిమాలో మహిళా ప్రధాన యాక్షన్ చిత్రాలకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసేలా ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు చిత్ర బృందం చెబుతోంది. స్టంట్ మాస్టర్ కెచా కంపాక్డీ యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తుండగా, అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ ఈ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రేయాస్ పి కృష్ణ సినిమాటోగ్రఫీ, జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.

## సామన్యుడి సామ్రాజ్యం..

# మట్కా కింగ్



'సైరాట్' ఫేమ్ నాగరాజ్ మంజులె దర్శకత్వం వహించిన మట్కా కింగ్ వెబ్ సిరీస్.. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్‌కు వచ్చింది. రికార్డు వ్యూస్ కొల్లగొడుతున్నది. 1960ల నాటి ముంబై నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ముంబై కాటన్ మిల్లు యజమాని, మట్కా నిర్వాహకుడు లాల్జీ భాయ్ (గుల్షన్ గ్రోవర్) వద్ద బ్రిజ్ భట్టి (విజయ్ వర్మ) మేనేజర్‌గా పనిచేస్తుంటాడు. అతని తమ్ముడు లక్ష్మణ్ (భూపేంద్ర జాదవ్) విలాసాల కోసం అప్పులు చేసి, ఫైనాన్షియర్ చేతిలో ఇరుక్కుంటాడు. తమ్ముడి కోసం ఆ అప్పు తానే కడతానని హామీ ఇస్తాడు బ్రిజ్. లాల్జీ దగ్గరికి వెళ్లి సాయం కోరగా.. అతను నిరాకరిస్తాడు. దాంతో సొంతంగా 'మట్కా' నిర్వహణకు దిగుతాడు బ్రిజ్. అయితే, మట్కా వ్యాపారంలోకి దిగిన బ్రిజ్ భట్టి జీవితం ఎలాంటి మలుపులు తిరుగుతుంది? ముంబైని సైతం శాసించే స్థాయికి బ్రిజ్ ఎలా ఎదిగాడు? ఈ క్రమంలో అతనికి ఎవరెవరు శత్రువులుగా మారుతారు? తెలియాలంటే.. సిరీస్ చూడాల్సిందే!

## డబ్బు గురించి ఆలోచిస్తే

# ఈ స్థాయి దక్కేది కాదు



కొన్ని కావాలంటే కొన్ని వదులుకోవాల్సిందే. అందుకని అత్యాశకు పోయి ఉన్నదాన్ని వదులుకుంటే కష్టాలు తప్పవు. ఈ విషయంలో కొందరు కీడెంచి మేలెంచుతారు. కొందరు తెగించి సాధిస్తారు. బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ ఇందులో రెండో రకం. ఆమె కాలేజ్‌లో చదువుకుంటున్న సమయంలోనే టీవీ సీరియల్స్‌లో నటించడం మొదలుపెట్టింది. 'ముజ్‌సే కుచ్ కెహతీ.. యే ఖామోషియాన్', 'కుంకుమ్ భాగ్య' సీరియల్స్‌తో బుల్లితెర వీక్షకులకు బాగా చేరువైంది. ఆమె పాత్రలు జనానికి నచ్చడంతో నిర్మాతలు పారితోషికాన్ని కూడా పెంచారు. ఆదాయం భారీగానే వచ్చింది. ఇంతలోనే టీవీ రంగానికి స్వస్తి పలికి వెండితెర వైపు మళ్లింది మృణాల్. ఈ సాహసోపేత నిర్ణయం గురించి ఆమె మాట్లాడుతూ 'సొంతవాళ్లంతా వద్దని వారించినా, నేను మాత్రం మొండిగా సీరియల్స్‌ని వదిలేసి సినిమాల్లోకి వచ్చాను. మరాఠీ చిత్రం 'హలో నందన్'తో నా సినీ కెరీర్ మొదలైంది. నిజానికి సీరియల్స్ చేస్తున్నప్పుడే డబ్బులు బాగా వచ్చాయి. సినిమాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గింది. ఓవైపు బాధ్యతలు, మరోవైపు అప్పులు. నిజంగా భయపడ్డాను. అలాంటి టైమ్‌లో 'లవ్ సోనియా' చిత్రం కెరీర్‌ని మొత్తం మార్చింది. హృతిక్‌తో చేసిన 'సూపర్ 30', జాన్ అబ్రహంతో చేసిన 'బాట్లా హౌస్' చిత్రాలు బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చాయి. డబ్బు గురించే ఆలోచిస్తే ఈ రోజున నాకు ఈ స్థాయి దక్కేది కాదు. అప్పటితో పోలిస్తే ఇప్పుడు డబ్బు కూడా ఎక్కువే సంపాదిస్తున్నా' అంటూ ఆనందం వ్యక్తం చేసింది మృణాల్ ఠాకూర్.

# అలాంటి ప్రపంచాన్ని ఎప్పుడూ చూడలేదు



"కాంతార: ఏ లెజెండ్ చాప్టర్ 1" చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణీ వసంత్, ప్రస్తుతం యశ్ హీరోగా నటిస్తున్న "టాక్సిక్: ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్" సినిమాలో నటిస్తున్నారు. ఇటీవల మీడియాతో మాట్లాడిన ఆమె, ఈ సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమా భారీతనం, తెరపై ఆవిష్కరించబోతున్న ప్రపంచం గురించి ఆమె వివరించారు. ఈ సినిమా రేంజ్ చాలా పెద్దదని, తానిప్పటి వరకు ఇంత భారీ చిత్రాన్ని చూడలేదని రుక్మిణీ అన్నారు. "దీని స్కేల్ నేను ఇప్పటివరకు చూడని స్థాయిలో ఉంది" అని ఆమె పేర్కొన్నారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్, హీరో యశ్ కలిసి ఓ సరికొత్త ప్రపంచాన్ని నిర్మిస్తున్నారని ఆమె ప్రశంసించారు. "మా డైరెక్టర్ గీతూ, స్టార్ యశ్ నిర్మిస్తున్న ప్రపంచం చాలా విస్తృతమైనది, కొత్తది. ఇది నాకు చాలా మార్గదర్శకంగా అనిపిస్తోంది. ఈ కొత్త ప్రపంచానికి ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆమె తెలిపారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో యశ్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ, రుక్మిణీ వసంత్, అక్షయ్ ఒబెరాయ్ వంటి భారీ తారాగణం ఉంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, హిందీతో పాటు పలు అంతర్జాతీయ భాషల్లో విడుదల చేయనున్నారు. "టాక్సిక్" సినిమాతో పాటు, రుక్మిణీ వసంత్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'డ్రాగన్' (పేరు పరిశీలనలో ఉంది) చిత్రంలో కూడా నటిస్తున్నారు. మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఆమె చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది.

# గోదారి గట్టుపైన రొమాంటిక్‌గా..



సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న రూరల్, లవ్, ఫ్యామిలీ డ్రామా 'గోదారి గట్టుపైన'. నిధి ప్రదీప్ కథానాయిక. జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. సుభాష్‌చంద్ర దర్శకుడు. అభినవ్ రావు నిర్మాత. మే 8న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్‌లో వేగం పెంచారు. ఈ సినిమా ట్రైలర్‌ని ఈ నెల 27న విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని శనివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ రొమాంటిక్ వైబ్‌లో కనిపిస్తున్నారు. రాజీవ్ కనకాల, లైలా, దేవిప్రసాద్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సాయిసంతోష్, సంగీతం: నాగవంశీకృష్ణ, నిర్మాణం: రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్.

# ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ - 15 మంది మందుబాబులపై కేసు నమోదు

- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు
-బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : ఎన్. రమాకాంత్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి,మండల కేంద్రంలో ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు బోయినిపల్లి ఎస్సై రమాకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ, "మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రజల ప్రాణ భద్రత కోసం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నాం. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి మ్యాట్ అందజేసిన ముదాం శ్రీనివాస్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద మ్యాట్ (చాప)ను గ్రామానికి చెందిన ముదాం శ్రీనివాస్ అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ హనుమాన్ స్వాముల ఆశీస్సులతో ముదాం శ్రీనివాస్‌కు ఎల్లవేళలా శుభం కలగాలని శ్రీ హనుమాన్ మాలధారణ దీక్షా స్వాములు కోరుకున్నారు.

# "అన్నా కూర్చో" అన్నందుకు ఎస్ఐ దాడి - సస్పెన్షన్

- పోలీసులు క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు
- కరీంనగర్ పోలీస్ కమీషనర్ : గౌష్ ఆలం



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డ–ఖాన్‌పురా ప్రాంతంలోని 'న్యూ ప్రజా హెయిర్ స్టైల్' సెలూన్‌లో ఎస్ఐ ఎన్. చైతన్య చందర్ దురుసుగా ప్రవర్తించిన ఘటన వెలుగులోకి వచ్చింది. శనివారం ఉదయం షాప్ శుభ్రం చేస్తున్న కార్మికుడు పగడాల రాము (50) "అన్నా కూర్చో" అని పలకరించగా, ఎస్ఐ ఆగ్రహంతో దూషిస్తూ అతనిపై చేయిచేసుకున్నాడు. ఈ ఘటన సీసీటీవీలో రికార్డ్ కావడంతో వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో కరీంనగర్ సీపీ గౌష్ ఆలం, డి.ఐ.జి. సిఫారసుతో ఉన్నతాధికారులు ఎస్ఐని సస్పెండ్ చేశారు.పోలీసులు క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ స్పష్టం చేశారు.

# ప్రజలు స్వీయ గణనలో భాగస్వామ్యం కావాలి

- వేములవాడ రూరల్ తహసీల్దార్
- వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో స్వీయ గణన కార్యక్రమం ప్రారంభం



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో 26.04.2026 నుండి 10.05.2026 వరకు నిర్వహించనున్న స్వీయ గణన కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ ఆధ్వర్యంలో ప్రారంభించగా, ప్రజలకు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ స్వీయ గణన కార్యక్రమం ద్వారా ప్రజలు సులభంగా, పారదర్శకంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,మండల విద్యాధికారి, పంచాయతీ కార్యదర్శిలు,అంగన్‌వాడీ టీచర్లు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగి యువకుడు చనిపోయిన పట్టించుకోరా..?

- కారుతో ఢీకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.
- యువకుడి కుటుంబానికి న్యాయం చెయ్యాలి.
- న్యాయం జరిగే వరకు పోరాడుతాము
- మృతుని బంధువు మబ్బు తిరుపతి హెచ్చరిక







మంథని ( ప్రశ్న న్యూస్) ప్రమాద జరిగి యువకుడు చనిపోయిన పట్టించుకోరా..? అని మృతుని బంధువు మబ్బు తిరుపతి ఆవేదన తన వ్యక్తం చేశాడు.రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ఈనెల 20వ తేదీ రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని, కారుతో ఢీకొట్టిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని బందువు మేనమామ మబ్బు తిరుపతి అధికారులను కోరారు. ముత్తారం మండలం మైదంబండ గ్రామ పంచాయతీ లోని సర్వారం గ్రామానికి చెందిన పెయ్యల సాయి (23) ఓసిపి–2 లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకొని జీవిస్తున్నాడని, అతను ఈనెల 20వ తేదీ రాత్రి ఓసిపి–2 లో ఉద్యోగానికి వెళుతుండగా రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ముత్తారం గ్రామానికి చెందిన 28ఐఖ 5461 గల కారు ఢీ కొట్టి వెళ్లిపోయిందని, ఈ ప్రమాదంలో సాయి అక్కడికక్కడే మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. కారు తో ఢీ కొట్టి యువకుడి మృతికి కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, పేద కుటుంబమైన సాయి తల్లిదండ్రులను ఆదుకోవాలని తిరుపతి తెలిపారు. లేనియెడల కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తిరుపతి తో పాటు బంధువులు ఆకుల ఓదెలు, పిడుగు రవి, సాదుల వినయ్, ఊదరి శివ శంకర్, పందుల అజయ్ హెచ్చరించారు.ముత్తారం కు చెందిన ఆర్ఎంపి డాక్టర్ చారి. సిరి రాకేష్. బాలసాని రాజుకుమార్ గౌడ్, కుక్కల చందు లు యువకుడు చావుకు కారణం అని మృతుని బంధువులు తెలిపారు.కారుతో ఢీకొట్టిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని యువకుడి కుటుంబానికి న్యాయం చెయ్యాలని లేదంటే న్యాయం జరిగే ఎంత వరకు అయిన పోరాడుతామని మృతుని బంధువు మబ్బు తిరుపతి ఈ సందర్భంగా హెచ్చరించాడు.

# గుంజపడుగులో పేదోడికి పండుగ రోజు.

- భూమి పూజతో సాకారమైన ఇందిరమ్మ సొంతింటి కల.
- కాంగ్రెస్ పాలనలో పేదవాడి జీవితంలో వెలుగులు.
- ఇందిరమ్మ ఇండ్లతో చిగురిస్తున్న కొత్త ఆశలు.



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఆదివారం రోజున పేదల కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారమైంది. అని గ్రామానికి చెందిన పలువురి ఇండ్లకు కొబ్బరికాయలు కొట్టి పని ప్రారంభించిన. గుంజపడుగు సర్పంచ్ దండవేణి సంధ్య బానేష్. వారు తమ కుటుంబ సభ్యులు సొంత ఇంటి నిర్మాణానికి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. పేదల ఆనందమే మాకు కావాలని పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఇందిరమ్మ ఇండ్ల కోసం వెనుకాడేది లేదని శ్రీధర్ బాబు కొనియాడారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ప్రత్యేక చొరవతో ఈ నియోజకవర్గంలోని పేదల కళ్ళలో ఆనందమే మాకు కావాలని మా నాన్న ఆశయ సాధనలో మేము ముందుకు నడుస్తామని వారు తెలియజేసినారు. ఈ కుటుంబాలకు న్యాయం జరిగేలా. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నిజం చేయాలనే సంకల్పంతో వారు నిరంతరం కృషి చేస్తున్నారు. శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు పేదల గడప దాకా చేరాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో గుంజపడుగు గ్రామంలో పేదల కుటుంబాలకు ఇండ్ల నిర్మాణానికి అనుమతులు లభించడంతో గ్రామస్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి." కాంగ్రెస్ ప్రభుత్వ దయతో మా కల నిజమైంది. ఈ సహాయానికి మేము జీవితాంతం రుణపడి ఉంటాం" అని లబ్ధిదారులు భావోద్వేగంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఉదరీ శంకరి. అధ్యక్షుడు ఐలి ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదర శంకరి మాజీ ఎంపీటీసీ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పేదవాడి పక్షాన కాంగ్రెస్ ప్రతి ఇంటికి ఆశ, ప్రతి జీవితానికి భరోసా!

# న్యూ కింగ్స్ బిర్యానీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చర్లపల్లి(ప్రశ్న న్యూస్) చర్లపల్లి డివిజన్‌లోని చక్రిపురం ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ కింగ్స్ బిర్యానీ రెస్టారెంట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాంతీయంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో ముఖ్య పాత్రపోషిస్తున్నాయని పేర్కొన్నారు. న్యూ కింగ్స్ బిర్యాని వంటి నాణ్యమైన ఆహార వసతులు ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపార వేత్తలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ, వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ ఓనర్స్ కర్ణాకర్ రెడ్డి, దామోదర్ గౌడ్ , చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి , ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ యాదాద్రి భువనగిరి, డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శుభ కార్యానికి ఏనుగు మనోహర్ రెడ్డి హాజరు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని బాలానగర్‌లో "సలిబిండ్ల" కుటుంబ శుభకార్యానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ సుమంత్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుందర్ రెడ్డి, లూర్దు రెడ్డి, రాయపు రెడ్డి, ఆనంద రెడ్డి, గుడిసె దేవరాజు తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# జబ్బాపూర్ వడ్డెర కులస్తుల జీవనోపాధికి అడ్డంకులు

- అధికారుల జోక్యం కోరుతూ ఆవేదన
70 ఏళ్లుగా సాగుతున్న ఉపాధిపై అడ్డంకులు
- రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆరోపణలతో ఇబ్బందులు
- చర్యలు లేకపోతే తీవ్ర నిర్ణయాల హెచ్చరిక



గజ్వేల్(ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు తమ జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో కొంతమంది వ్యక్తులు తమ పనిని అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు.వడ్డెర కులానికి చెందిన సుమారు 30 కుటుంబాలు గత 70 ఏళ్లుగా కోమడిబండ అటవీ ప్రాంతంలో అడవిలో లభించే పండ్లు, పలాలతో పాటు గుట్టలపై ఉన్న బండరాళ్లను కొట్టి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే మిషన్ భగీరథ పథకం కింద గుట్టపై వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టిన సమయంలో అధికారులు తమను అక్కడి నుంచి వెళ్లగొట్టారని పేర్కొన్నారు.ఆ తర్వాత స్వగ్రామానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్న సమయంలో, గ్రామానికి చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూమి తమదేనని, గుట్టపై ఉన్న బండరాళ్లు కూడా తమవేనని చెబుతూ తమ ఉపాధిని అడ్డుకుంటున్నారని వడ్డెర కులస్తులు వాపోయారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా ఆరోపించారు.

ఈ సమస్యపై రెవెన్యూ అధికారులు, పోలీసులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. తమను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, జీవనాధారంపై ఎవరూ దృష్టి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పొట్టకూటి కోసం బండరాళ్లు కొట్టి జీవిస్తున్న తమకు తక్షణమే న్యాయం చేసి జీవనోపాధి కొనసాగించేందుకు అవకాశం కల్పించాలని వారు అధికారులను వేడుకుంటున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని వడ్డెర కులస్తులు హెచ్చరించారు.

# రోడ్లపై ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటా.?

- విద్యుత్ శాఖ అధికారుల అవినీతి దందా
- అక్రమ నిర్మాణాలకు మీటర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తున్న వైనం
- ప్రభుత్వ నియమ నిబంధనలు చెత్తబుట్టలోకి లంచాలు అధికారుల జేబుల్లోకా.?
- విద్యుత్ శాఖలో అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల విన్నపం






సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) సనత్‌నగర్ నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రామ్‌గోపాల్పేట పార్క్ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రయత్నించడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ప్రజల భద్రతను పక్కనబెట్టి, అనుమతులు లేని నిర్మాణాలకు విద్యుత్ సదుపాయాలు కల్పించడం వెనుక భారీ అవినీతి దందా నడుస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్థానికుల వివరాల ప్రకారం రోడ్లపై ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటికే ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి చర్యలు పాదాచారులకు, వాహనదారులకు మరింత ఇబ్బందులకు దారితీస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసే ట్రాన్స్‌ఫార్మర్లు పాదచారుల కోసం ఉన్న మార్గాన్ని అడ్డుకోవడంతో పాటు, ప్రమాదాలకు కారణమవుతాయని చెబుతున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో విద్యుత్ శాఖ అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అనుమతులు లేని నిర్మాణాలకు కూడా భారీగా లంచాలు తీసుకొని మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఏఈలు, ఏడీఈలు ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా తమ స్వప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. అధికారిక అనుమతులు లేకుండా విద్యుత్ సదుపాయాలు కల్పించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలగడమే కాకుండా, చట్టపరమైన సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోడ్లపై ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి విద్యుత్ శాఖకు ఉన్న అధికారాలపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఇలాంటి ఏర్పాట్లు చేయడానికి మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ విభాగం నుంచి అనుమతులు అవసరం. అయితే ఇక్కడ ఆ నిబంధనలు పాటించకుండా ముందుకు సాగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత శాఖల అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.రామ్‌గోపాల్పేట పార్క్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రయత్నించగా గతంలో స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. వెంటనే ఆ పనులను నిలిపివేయాలని కోరుతూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆగ్రహం దృష్ట్యా అధికారులు తాత్కాలికంగా వెనక్కి తగ్గినప్పటికీ, మెల్లమెల్లగా చేయడం జరుగుతుందని వెంటనే వాటిని తొలగించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికుల నుండి డిమాండ్ పెరుగుతోంది.ప్రజల భద్రతను పక్కనబెట్టి తీసుకునే ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు భవిష్యత్తులో ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

విద్యుత్ శాఖ అధికారులు నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం చాలా ఉంది. అవినీతి ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.మొత్తానికి, సనత్‌నగర్ ప్రాంతంలో రోడ్లపై ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం, అనుమతులు లేని నిర్మాణాలకు విద్యుత్ సదుపాయాలు కల్పించడం వంటి అంశాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సమస్యలను విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తక్షణమే పరిష్కరించి, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## ట్రేలు,కార్టన్స్,బొంతలు మార్కెట్ లోకి

# “నో ఎంట్రీ”: సెక్రటరీ

- మండుతున్న ఎండల వల్ల,షాక్ సర్క్యూట్ వల్ల భారీగా ఆస్తి నష్టం:సెక్రటరీ
- టమోటో ట్రేలు,ఉసురు (ఆమ్లా) కాయలకు ఉపయోగించే అట్టపెట్టలు,
- గన్నీ బ్యగులు, ప్లాస్టిక్ కవర్ల తో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుంది: వెంకటేశం.
- బోయిన్ పల్లి మార్కెట్లో అధికారులు సూచనలు పరిగణనలోకి తీసుకుని వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని యార్డ్ ఇంచార్జ్ గ్రేడ్ టూ అధికారి జె. సత్యనారాయణ తెలిపారు.
- యార్డ్ లో ఉన్న ఈ మూడు వస్తువుల పై ప్రత్యేక నిఘా ఉందన్నారు. మార్కట్లో ట్రేలు విక్రయం అనంతరం తీసేయాలి లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు
- ప్రతి కమీషన్ ఏజెంట్ షాపులో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు భద్రత నిబంధనలు పాటించాలి
- మార్కెట్ లో కమీషన్ ఏజెంట్లు షాపు, ఫైర్ భీమా తప్పనిసరిగా ఉండాలి,వాటి ధృవ పత్రాలు దుకాణంలో కనిపించాలి:సెక్రటరీ





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహానగరం సుమారు యాభై కిలోమీటర్ల దూరం విస్తరించి ఉంది. అదిగాక ప్రస్తుతం ఉన్న కమీషనరేట్ పరిధిలో సుమారు కోటి ముప్పై లక్షల జనాభా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మరో విషయం ఏమిటంటే రోజు రోజు విస్తీరిస్తున్న మెట్రోపాలిటిన్ సిటీలో కోట్లు పెట్టుబడితో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందే! కానీ ప్రతి రోజూ ఏదో ఒక చోట అగ్ని ప్రమాదాలు భారీ నుంచి అతి భారీగా నమోదు అవుతున్నాయి. అదే విధంగా హైదరాబాద్ శివార్లలో ఇండస్ట్రీయల్ కూడా పెద్ద సంఖ్యలో ఉండడం. మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఎందుకంటే ప్రతి చోటా షాక్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ అగ్నిమాపక నియమ నిబంధనలు ప్రకారం అన్ని పాటిస్తున్నప్పటికి పెద్ద ప్రమాదం నుంచి బయట పడుతున్నారని ఫైర్ సేఫ్టీ అధికారులు చెబుతున్నారు. కానీ నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలే అగ్నికి ఆహుతి అవుతాయి. ఈ నేపథ్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో షాపులు,షెడ్లు ఉన్నవారు తప్పనిసరిగా అగ్ని ప్రమాదాలను నివారించే భద్రత నిబంధనలు పాటించాలి అని బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ ఈ.వెంకటేశం పేర్కొన్నారు.

### పాటించాల్సిన భద్రతా నిబంధనలు

**1).కూరగాయల ట్రేలు:** మార్కెట్ యార్డులో వివిధ రాష్ట్రాల నుంచి టమోటో దిగుమతి అవుతున్నాయి, ఆ సరుకును ట్రేలల్లో తరలిస్తారు రైతులు, కానీ ట్రెడర్స్ ఎప్పటికప్పుడు సరుకు దిగుమతి అయిన తర్వాత, విక్రయాలు పూర్తి అయిన తరువాత తిరిగి పంపించేయాలి, ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన పరిస్థితిలు తారు మారు అవుతాయి.

**2).గోనె సంచులు:** మార్కెట్ లో గన్నీ బ్యాగుల్లో ఢీల్లి నుంచి ఆలుగడ్డ గోనె సంచుల్లో దిగుమతి అవుతున్న విషయం అందరికి తెలిసిందే, కానీ ఒక్కోక్క బ్యాగులో సుమారు నలభ్పై కేజీల బరువు ఆలుగడ్డ ఉంటుంది. విక్రయాలు అనంతరం ఏమైనా సరుకు మిగులుతే జాగ్రత్తలు తీసుకోవాలి లేకపోతే అగ్నిప్రమాదాలకు కేంద్ర బిందువు అవుతాయి.

**3) కర్రె చెక్కలతో, కార్టున్స్,ప్లాస్టిక్ కవర్లు.:** వ్యవసాయ మార్కెటింగ్ చట్టం ప్రకారం 1969 నియమ నిబంధనలు పాటించాలి, మార్కెట్ లో కర్రె చెక్కలతో కూరగాయలు దిగుమతి




అవుతే,సరుకు అమ్మిన తరువాత కాళీ ప్రదేశంలో పారేయాలి. మరి ముఖ్యంగా పేపర్ కార్టున్స్ ఉసురు (ఆమ్లా) ఉత్తర భారత దేశం నుంచి దిగుమతి అయ్యే ఈ పంట,అక్కడ నుంచి ప్యాకింగ్ తో వస్తుంది. బోయిన్ పల్లి మార్కెట్ కమీషన్ ఏజెంట్లు భారీగా అట్టపెట్టలు (కార్టున్స్ బాక్సులు) డంప్ చేసుకుంటున్నారు.దీని వల్ల పెద్ద అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మరో విషయం మార్కెట్ అధికారులు ప్లాస్టిక్ కవర్లు నిషేధించారు.దీంతో కూడా పలు సమస్యలు తలెత్తుతాయి. వీటినీ విక్రయించిన,వాటిని కొనుగోలు చేసిన,వాటిలో సరుకు అమ్మినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

**4) అగ్ని పాపక సిలెండర్ ఏర్పాటు:** ప్రతి దుకాణంలో ముందుగా కన్పియాల్సింది అగ్ని పాపక సిలెండర్.దీంతో పాటు ప్రాథమిక పరికరాలు షాపులో అందుబాటులో ఉండాలంటున్నారు అధికారులు.



**5) విద్యుత్ భద్రతా:** షాపులో విద్యుత్ సరఫరా అయ్యే మీటర్ నుంచి అంతర్గత వైరింగ్ నీ ప్రత్యేకంగా గమనిస్తుండాలి.ఏమాత్రం అలసత్వం వహిస్తే ప్రాణం మీదికి వస్తుంది.

**6) ధూమపానం నిషేధం:** మార్కెట్ యార్డులో కేటాయించిన దుకాణాల్లో సహజంగా షాపు యజమాని వారి కుల దైవం అయిన చిత్రపటానికి ప్రతి రోజూ ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తారు.ఈ క్రమంలో దీపారాధన చేసే అగ్గి పెట్టలు, లైటర్లను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి, ఆలాగే షాపులో విధులు నిర్వహించే సిబ్బంది, ఆసామిలు ఎవరైనా ధూమపానం చేయకుండా సూచనలు చేయాలి.

**7) ఎమర్జెన్సీ డోర్స్:** దుకాణానికి రెండు వైపులా డోర్స్ ఉండేవిధంగా చూసుకోవాలి, అనివార్య కారణాల వల్ల ఏమైనా జరిగితే ఎమర్జెన్సీ డోర్స్ లో నుంచి బయటకు వెళ్లే అవకాశం ఏర్పాటు చేసుకోవాలి. దీంతో పాటు ప్రతి దుకాణానికి, విధులు నిర్వహించే గుమాస్తా నుంచి చాటగాడు వరకు భీమా సౌకర్యం తప్పని సరిగా చేసుకోవాలని మార్కెట్ అధికారులు నియమ నిబంధనలతో కూడిన కరపత్రాలు ప్రతి దుకాణానికి పంపిణీ చేశారు. బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ ఈ.వెంకటేశం మాట్లాడుతూ యార్డ్ లో ఎవ్వరైనా నియమ నిబంధనలు పాటించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మరీ ముఖ్యంగా మార్కెట్ లో ఎప్పటికప్పుడు గన్నీ బ్యగులు, కార్టున్ బాక్సులు, ప్లాస్టిక్ కవర్లు యార్డ్ లో నిషేధం అన్నారు.

## ఆకలితో అలమటించే దేశాల టాప్-10 జాబితాలో పాకిస్థాన్

- భారీ వర్షాలు, వరదల వల్లే సంక్షోభం తలెత్తిందని ఐరాస నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పొరుగు దేశం పాకిస్థాన్ తీవ్ర ఆహార సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రపంచంలో అత్యంత తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్న టాప్-10 దేశాల జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని ఐక్యరాజ్యసమితి మద్దతుతో విడుదలైన ఒక నివేదిక వెల్లడించింది. “2026 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్” పేరుతో విడుదలైన ఈ నివేదిక ప్రకారం, పాక్‌లో సుమారు 1.1 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో బాధపడుతున్నారు. పాకిస్థాన్‌లో ఈ దుస్థితికి తీవ్రమైన వాతావరణ పరిస్థితులే ప్రధాన కారణమని నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా 2025లో సంభవించిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదల వల్ల 60 లక్షల మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారని, పంట పొలాలు, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొంది. దీనివల్ల ఆహార భద్రత ప్రమాదంలో పడింది. ఆహార కొరతతో బాధపడుతున్న 1.1 కోట్ల మందిలో, 93 లక్షల మంది ‘సంక్షోభ’ పరిస్థితుల్లో, 17 లక్షల మంది ‘అత్యవసర’ పరిస్థితుల్లో ఉన్నారని నివేదిక వర్గీకరించింది. బలూచిస్థాన్, సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి ప్రాంతాలలో పోషకాహార లోపం కూడా తీవ్రంగా ఉన్నట్టు గుర్తించింది. అయితే, 2025 సంవత్సరానికి సంబంధించి పోషకాహార లోపంపై కచ్చితమైన గణాంకాలు అందుబాటులో లేవని నివేదిక తెలిపింది. 2026లో పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం 6 శాతానికి పెరిగే అవకాశం ఉందని, ఇది ఆహార వ్యవస్థపై మరింత ఒత్తిడి పెంచుతుందని నివేదిక అంచనా వేసింది. గతంలో 43 జిల్లాల్లో నిర్వహించిన సర్వేను ఈసారి 68 జిల్లాలకు విస్తరించడంతో, దేశంలోని ఆహార సంక్షోభం తీవ్రత మరింత స్పష్టంగా వెలుగులోకి వచ్చిందని పాకిస్థానీ పత్రిక ‘డాన్’ తన కథనంలో పేర్కొంది.

## కాల్పుల ఘటన..

## ఇరాన్‌తో చర్చలు రద్దు చేసిన ట్రంప్

- నన్ను ఏదీ ఆపలేదంటూ కీలక వ్యాఖ్యలు



న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న ఓ కార్యక్రమంలో కాల్పులు జరగడం, ఆ వెంటనే ఇరాన్‌తో కీలకమైన శాంతి చర్చలను ఆయన రద్దు చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వాషింగ్టన్‌లోని హిల్టన్ హోటల్‌లో శనివారం జరిగిన వైట్‌హౌస్ కరెస్పాండెంట్స్ అసోసియేషన్ వార్షిక విందులో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఈ దాడి నుంచి ట్రంప్ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన ఇరాన్‌పై యుద్ధంలో విజయం సాధించకుండా తనను ఏమాత్రం ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. దాడి అనంతరం విలేకరులతో మాట్లాడిన ట్రంప్ ఇది ఇరాన్‌తో దాదాపు రెండు నెలలుగా జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన ఘటన కాదని తాను భావిస్తున్నట్లు తెలిపారు. 31 ఏళ్ల కోల్ థామస్ అలెన్ అనే వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు గుర్తించారని, నిందితుడు పలు ఆయుధాలతో భద్రతా పాయింట్ వైపు దూసుకొచ్చాడని ట్రంప్ వివరించారు. ఒక సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌పై కాల్పులు జరపగా, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ అతడిని కాపాడిందని తెలిపారు. ఈ ఘటనతో విందును రద్దు చేశారు.
మరోవైపు ఇరాన్‌తో శాంతి చర్చల కోసం పాకిస్థాన్‌కు వెళ్లాల్సిన తన రాయబారుల పర్యటనను కూడా ట్రంప్ రద్దు చేశారు. ఇరాన్ చర్చల కోసం పంపిన ప్రతిపాదన తనను సంతృప్తిపరచలేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. “పర్యటనను నేను రద్దు చేసిన పది నిమిషాలకే, ఇరాన్ నుంచి మెరుగైన ప్రతిపాదన వచ్చింది. ప్రయోజనం లేని విషయాల గురించి మాట్లాడటానికి 18 గంటలు విమాన ప్రయాణం చేయాల్సిన అవసరం లేదు” అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల తర్వాత ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ట్రూత్ సోషల్’లో స్పందిస్తూ ఇరాన్ నాయకత్వంలో తీవ్రమైన గందరగోళం, అంతర్గత పోరు నడుస్తోందని పేర్కొన్నారు. “అక్కడ ఎవరి చేతిలో అధికారం ఉందో వారికే తెలియదు. అన్ని కార్డులు మా దగ్గరే ఉన్నాయి. వారి దగ్గర ఏమీ లేవు. మాట్లాడాలనుకుంటే వాళ్లే మాకు కాల్ చేయాలి” అని పోస్ట్ చేశారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడి చేయడంతో ఈ యుద్ధం ప్రారంభమైంది. ప్రస్తుతం కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ, తాజా పరిణామాలతో మళ్లీ ఉద్రిక్తతలు పెరిగాయి.

## పెంచలకోన బ్రహ్మోత్సవాలకు

# చంద్రబాబుకు ఆహ్వానం

- సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే కురుగొండ్ల



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబును నెల్లూరు జిల్లా పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ పాలకమండలి ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా, ఈ నెల 27 నుంచి మే 3వ తేదీ వరకు వైభవంగా జరగనున్న పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా రావాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. వారి వెంట వచ్చిన ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహూకరించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యేను, ఆలయ ఛైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588